


'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575

www.rajamudranews.com
అక్షర రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
AKSHARA RAJAMUDHRA
RNI No: TELTEL/2024/86684

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | శనివారం | 11.04.2026 | సంపుటి: 3 | సంచిక: 70 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | SATURDAY | 11.04.2026 | VOLUME : 3 | ISSUE : 70 | PAGES: 8 | COST: 2/- |

## విలేకరులు కావలెను

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575



## మీతో కలిసి పనిచేయమని దేవుడే పంపిండు

- మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి భావోద్వేగం
- ఎర్రవెల్లిలో స్వాగతం పలికిన కేటీఆర్, ముఖ్య నేతలు
- కేసీఆర్‌తో జీవన్ రెడ్డి మర్యాదపూర్వక భేటీ
- ఇష్టాగోష్ఠి అనంతరం లంచ్‌కు ఆహ్వానం

2

# నిరసనల తెలంగాణ!

**90 రోజుల్లో మార్పంటూ హామీలు..**
**రెండున్నరేళ్లలో వైఫల్యాల మూటలు..**

వర్గాలవారీగా రగులుతున్న ఆగ్రహం

20 వేల మంది ఆర్టీసియన్ల సమ్మెతో కమ్ముకోనున్న చీకట్లు

రిట్టైర్మెంట్ బెనిఫిట్స్ కోసం కోర్టు మెట్లెక్కిన పెన్షనర్లు

ఉద్యోగుల అసహనం.. భగ్గుమంటున్న ప్రభుత్వ సిబ్బంది.


రైతు భరోసా దగా.. చెప్పింది రూ.15 వేలు.. రూ.5 వేలకే పరిమితం

పేదోడి ఇంటిపైనే హైడ్రా ప్రతాపం..

ఆర్టీసీ సమ్మె సైరన్.. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్

2

ఈ నిరసనల పర్వంలో అన్నింటికంటే ప్రధానంగా కనిపిస్తున్నది విద్యుత్ రంగ సంక్షోభం. గతంలో రేవంత్ రెడ్డి పాదయాత్ర చేస్తూ, తాము అధికారంలోకి వస్తే విద్యుత్ శాఖలోని ఆర్టీసియన్లను (కాంట్రాక్ట్ ఉద్యోగులు) నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చారు. అప్పట్లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన క్రమబద్ధీకరణ సరికాదని విమర్శించిన నేతలు, నేడు గద్దెనెక్కాక తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం కార్మికులను ఆగ్రహానికి గురిచేస్తోంది. సుమారు 20 వేల కుటుంబాలు ఈ క్రమబద్ధీకరణపైనే ఆశలు పెట్టుకోగా, ఇప్పుడు ఆర్థిక భారమంటూ ప్రభుత్వం చేతులెత్తేయడం గమనార్హం. గత మూడు రోజులుగా విద్యుత్ సౌధ వద్ద ఆర్టీసియన్లు చేస్తున్న సమ్మె రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టే ప్రమాదం కనిపిస్తోంది.



- సగం మందికి కూడా అందని రుణమాఫీ ఫలాలు
- జాబ్ క్యాలెండర్ జాడ లేక.. కరిగిపోతున్న యువ్వనం



## ఆర్టీసీ ఉద్యోగులకు తీపి కబురు

- ఈ జనవరి నుండి 2.1% డీఏ పెరుగుదల
- ప్రకటించిన రవాణా శాఖ మంత్రి పొన్నం

3

## తప్పుడు ఆరోపణలు మానుకోండి

- బీఆర్ఎస్‌పై మంత్రి సీతక్క ఫైర్
- అంగన్‌వాడీలకు మొబైల్ ఫోన్ల పంపిణీ



**కొత్తగూడెం, ఏప్రిల్ 10:**

అంగన్‌వాడీలకు పంపిణీ చేసేందుకు కొనుగోలు చేసిన మొబైల్ ఫోన్లలో అవకతవకలు అంటూ బీఆర్ఎస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హితవు పలికారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె

మిగతా 2వ పేజీలో..



## ఏఐ, పర్యవేక్షణతో పెరిగిన ఆదాయం

త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ లక్ష్యంగా ఆదాయం పెరగాలి

ఆయా శాఖలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశం

రెవెన్యూ జనరేషన్ & రిసోర్స్ మొబిలైజేషన్ కేబినెట్ సబ్ కమిటీ సమావేశం

2



## ప్రతిపక్షాలది బురద రాజకీయం

వారి బురదను మాకు అంటించే యత్నం

రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి

2

## చికిత్స కంటే నివారణే మేలు

- ప్రజల్లో ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహిస్తున్నాం

3



## కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారో

- ఇప్పుడు రిపేర్లు చేయడంలో ఆంతర్యమేమిటో?
- కమీషన్ల కోసమేనేమో అన్న అనుమానాలు
- రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ జపం
- మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత

3



## హైదరాబాద్-విజయవాడ మధ్య కొత్త విమాన సర్వీసు

- ఫ్లై91 విమాన సర్వీసును ప్రారంభించిన రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం/విజయవాడ, ఏప్రిల్ 10 హైదరాబాద్ విజయవాడ మధ్య ప్రయాణించే వారికి శుభవార్త. ప్రాంతీయ విమానయాన సంస్థ ఫ్లై 91 తన నూతన సర్వీసులను తెలుగు రాష్ట్రాల మధ్య అధికారికంగా ప్రారంభించింది. రెండు రాజధానుల మధ్య ప్రయాణ దూరాన్ని తగ్గించడంతోపాటు, సామాన్యులకు విమాన ప్రయాణాన్ని చేరువ చేసే..

మిగతా 3వ పేజీలో..



4

## ముంబై ఎయిర్‌పోర్టులో 29 కిలోల బంగారం సీజ్

- కెన్యా నుంచి వస్తున్న మహిళల నుంచి స్వాధీనం

## విద్యా రంగం బలోపేతానికి కేంద్రం కృషి

- కేంద్ర, రాష్ట్ర విభాగాలతో 'దిశ' సమావేశం
- పౌర సేవలపై సమీక్ష నిర్వహించాం
- మీడియాతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 10:**

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, అలాగే స్మార్ట్ క్లాసులు, డిజిటల్ క్లాసులు వంటి సదుపాయాలను కేంద్ర ప్రభుత్వం మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి వెల్లడించారు. జూబ్లీహిల్స్‌లోని

మిగతా 3వ పేజీలో..



తెలంగాణకు రెండు కొత్త ప్రాజెక్టులు 3


## భాగ్యనగరంలో 'ప్రేమ' ముసుగులో మతం మార్పిడి దందా

- అన్నదమ్ముల ఘాతుకం వెలుగులోకి

**హైదరాబాద్**

హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో హిందూ యువతులను లక్ష్యంగా చేసుకుని సాగుతున్న ఒక దారుణమైన వంచన ఉదంతం నగరంలో తీవ్ర కలకలం రేపుతోంది. ప్రేమ పేరుతో వల వేయడం, ఆపై మతం మార్చుకోవాలంటూ తీవ్రస్థాయిలో వేధింపులకు గురిచేస్తున్న ఇద్దరు

మిగతా 3 లో





### నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| ఫారం ధర లైవ్ బర్డ్ | 130 (కిలో) |
| రిటైల్ లైవ్ బర్డ్ | 157 (కిలో) |
| డ్రెస్డ్ స్కిన్‌తో | 228 (కిలో) |
| స్కిన్ లెస్ | 259 (కిలో) |

12 గుడ్ల రిటైల్ ధర ₹66

# తప్పుడు ఆరోపణలు మానుకోండి

మొదటిపేజీ తరువాయి



మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీలకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కేంద్రం ఆధ్వర్యంలోని జెమ్ పోర్టల్‌లో అత్యంత పారదర్శకంగా టెండర్ ప్రక్రియ ద్వారా మొబైల్ ఫోన్ల కొనుగోలు చేశామని స్పష్టం చేశారు. రెండుసార్లు టెండర్లు పిలిచామని, రూ.14,999లకు ఫోన్లు కొనుగోలు చేసినట్లు కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే టీజీ టీఎస్ టెండర్ల ప్రక్రియ పూర్తి చేసిందని చెప్పారు. రూ.11,800 గరిష్ఠ ధరకు మొబైల్ కొనుగోలు చేయాలని కేంద్రం మార్గదర్శకాలు ఇచ్చినప్పటికీ తాము అంతకన్నా తక్కువకే రూ.11,650కే కొనుగోలు చేశామని చెప్పారు. దీనిపై తప్పుడు ప్రచారం చేస్తున్న దుర్మార్గులను కేసీఆర్ అదుపులో పెట్టాలని, లేకపోతే మీకే నష్టం అని చెప్పారు. ఆడబిడ్డల మీద తప్పుడు ప్రచారం చేయడం దారుణమని, నిజంగా మీ వద్ద ఆధారాలుంటే కేంద్రానికి ఫిర్యాదు చేయండి.. కోర్టులకు వెళ్లండి అని సూచించారు. తప్పుడు ఆరోపణలు చేస్తే లీగల్ నోటీసులు ఇస్తామని హెచ్చరించారు. గతంలో ఇసుక తవ్వకాల విషయంలో టీఆరఎస్‌కు లీగల్ నోటీసులు ఇస్తే అప్పుడు విచారం వ్యక్తం చేశారు.. ఇప్పుడు కూడా తప్పుడు ఆరోపణలు మానుకోకపోతే లీగల్ చర్యలు తప్పవు అని అన్నారు. అయిదేళ్ల కిందట అంగన్వాడీలకు రూ.10 వేలకు మీరు ఫోన్లు కొనుగోలు చేశారు.. ఇప్పుడు ధరలు పెరిగాయి.. అడ్వాన్స్‌డ్ మొబైల్స్.. నిజంగా తక్కువ ధరకే మొబైల్స్ వస్తే మీరెందుకు ఓపెన్ టెండర్లల్లో పాల్గొనలేదని ప్రశ్నించారు. టెండర్లలో పాల్గొనకుండా ఇప్పుడు ఆరోపణలు చేయడం దుర్మార్గం అని అన్నారు. ఆడబిడ్డలకు అత్యాధునిక మొబైల్స్ ఇస్తే ఎందుకు నిప్పులు పోసుకుంటున్నారు అని మంత్రి సీతక్క నిలదీశారు.




# జర్నలిస్టులకు అక్రెడిటేషన్ తిప్పలు !

మొదటిపేజీ తరువాయి

చుక్కలు చూపుతోంది. దరఖాస్తు చేసుకునే సమయంలో ఏవైనా పొరపాట్లు దొర్లినా, లేదా డాక్యుమెంట్లు సరిగ్గా అప్‌లోడ్ కాకపోయినా వాటిని సరిచేసుకునేందుకు లేదా పాత దరఖాస్తును తొలగించి కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు సమాచార పౌర సంబంధాల శాఖ ఒక హెల్ప్‌లైన్ నంబర్‌ను (9154170881) కేటాయించింది. అయితే, క్షేత్రస్థాయిలో ఈ నంబర్ కేవలం అలంకారప్రాయంగానే మిగిలిపోయింది. గత కొన్ని రోజులుగా వందలాది మంది జర్నలిస్టులు తమ అప్లికేషన్లలోని చిన్నపాటి తప్పులను సరిదిద్దుకోవడానికి ఈ నంబర్‌కు ప్రయత్నిస్తుండగా, అది నిరంతరం స్విచ్ ఆఫ్ అని వస్తోంది. ఒకవేళ పొరపాటున ఫోన్ రింగ్ అయినా, అవతలి వైపు నుంచి అధికారులు గానీ, సిబ్బంది గానీ ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్డుల జారీ ప్రక్రియలో పారదర్శకత ఉండాలని కోరుకునే జర్నలిస్టులకు, శాఖాపరమైన ఈ నిర్లక్ష్యం శాపంగా మారింది.

**ఆందోళనలో వందలాది మంది జర్నలిస్టులు...**

పోర్టల్‌లో నేరుగా దరఖాస్తులను ఎడిట్ చేసుకునే అవకాశం లేకపోవడంతో, పూర్తిగా హెల్ప్‌లైన్‌పైనే ఆధారపడాల్సి వస్తోంది. కానీ ఇచ్చిన నంబర్ పని చేయకపోవడంతో తప్పుగా ఉన్న సమాచారంతోనే కార్డులు రిజెక్ట్ అవుతాయేమోనని జిల్లాలు, మండల స్థాయి జర్నలిస్టులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తమ సమస్యలు చెప్పుకుందామన్నా సమాధానం ఇచ్చే నాథుడే కరువయ్యారని వారు మండిపడుతున్నారు. ప్రభుత్వం కేటాయించిన హెల్ప్‌లైన్ నంబర్ వెంటనే పనిచేసేలా చూడాలని, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలకు పరిష్కార మార్గాలను సూచించాలని మీడియా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. సమాచార శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఈ ప్రక్రియను సరళతరం చేయకపోతే, వందలాది మంది అర్హులైన జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మీతో కలిసి పనిచేయమని దేవుడే పంపిండు

- **మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి భావోద్వేగం**
- **ఎర్రవెల్లిలో స్వాగతం పలికిన కేటీఆర్, ముఖ్య నేతలు**
- **కేసీఆర్‌తో జీవన్ రెడ్డి మర్యాదపూర్వక భేటీ**
- **ఇష్టాగోష్ఠి అనంతరం లంచ్‌కు ఆహ్వానం**

**హైదరాబాద్, ఏప్రిల్ 10:**

కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి ఎర్రవెల్లిలోని బీఆరఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నివాసానికి శుక్రవారం చేరుకోగా ఆయనకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుష్పగుచ్ఛాలందించి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్. రమణ, ఎమ్మెల్యే డాక్టర్ కె.సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె.విద్యాసాగర్ రావు, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు అక్కడ ఉన్నారు. జీవన్ రెడ్డితోపాటు వచ్చిన వారిలో ఆయన కుమారులు, జగిత్యాల మాజీ జడ్పీ చైర్‌పర్సన్ వసంత సురేశ్ దంపతులు తదితరులున్నారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ అన్నా.. నన్ను మీతో కలిసి పనిచేయమని దేవుడే పంపిండు అని భావోద్వేగానికి గురయ్యారు. నిరంతరం తన నియోజకవర్గం, జిల్లా ప్రజలు, రైతుల గురించి ఆలోచన చేసే రైతు నాయకుడు, తెలంగాణ తనానికి దర్పణంగా నిలిచే మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, తెలంగాణ సాధకుడు, రైతు బాంధవుడు కేసీఆర్ కలయిక సందర్భంగా ఉద్విగ్న వాతావరణం నెలకొంది. తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరమున్నదని, మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీ దగ్గరికి పంపించిండు.. అన్నా అని అన్నారు. చాలాకాలం తర్వాత మీతో కలిసి పనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. కాగా, జీవన్ రెడ్డిగారిని అనునయిస్తూ ఆయనను అప్యాయంగా దగ్గరికు తీసుకున్న కేసీఆర్ హృదయపూర్వకంగా ఆలింగనం చేసుకొని దుశ్శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానించారు. కొద్దిసేపు ఇరువురూ ఇష్టాగోష్ఠి జరుపుకున్న తర్వాత జీవన్ రెడ్డి బృందాన్ని కేసీఆర్ లంచ్‌కు ఆహ్వానించారు.



# నిరసనల తెలంగాణ!

- **వర్గాలవారీగా రగులుతున్న ఆగ్రహం**
- **20 వేల మంది ఆర్టీసియన్ల సమ్మెతో కమ్ముకోనున్న చీకట్లు**
- **రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం కోర్టు మెట్లెక్కిన పెన్షనర్లు**
- **ఉద్యోగుల అసహనం.. భగ్గుమంటున్న ప్రభుత్వ సిబ్బంది.**
- **రైతు భరోసా దగా.. చెప్పింది రూ.15 వేలు.. రూ.5 వేలకే పరిమితం**
- **పేదోడి ఇంటిపైనే హైడ్రా ప్రతాపం..**
- **ఆర్టీసీ సమ్మె సైరన్.. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్**
- **జాబ్ క్యాలెండర్ జాడ లేక.. కరిగిపోతున్న యవ్వనం**
- **బిల్లుల కోసం కాంట్రాక్టర్ల నిరసనలు**

**హైదరాబాద్ :**



తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం నిరసనలకు నిలయంగా మారింది. ఎన్నికల వేళ జనానికి ఇచ్చిన అలవిగాని హామీలు ఇప్పుడు ప్రభుత్వానికి గుదిబండగా మారాయి. అధికారం దక్కించుకున్న తొలినాళ్లలో ఉన్న ఉత్సాహం, అమలులో విఫలమవ్వడంతో ప్రజల్లో అసహనంగా మారుతోంది. కేవలం 90 రోజుల్లోనే అన్ని మార్చేస్తామన్న సర్కారు, రెండున్నరేళ్లు గడుస్తున్నా ప్రధాన సమస్యలను పరిష్కరించలేకపోవడంతో ప్రతి వర్గం నేడు రోడ్డుపైకి వచ్చి తమ నిరసనను గళమెత్తుతోంది.

**చీకటి ముంగిట విద్యుత్ రంగం**

ఈ నిరసనల పర్వంలో అన్నింటికంటే ప్రధానంగా కనిపిస్తున్నది విద్యుత్ రంగ సంక్షోభం. గతంలో రేవంత్ రెడ్డి పాదయాత్ర చేస్తూ, తాము అధికారంలోకి వస్తే విద్యుత్ శాఖలోని ఆర్టీసియన్లను (కాంట్రాక్ట్ ఉద్యోగులు) నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చారు. అప్పట్లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన క్రమబద్ధీకరణ సరికాదని విమర్శించిన నేతలు, నేడు గద్దెనెక్కాక తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం కార్మికులను ఆగ్రహానికి గురిచేస్తోంది. సుమారు 20 వేల కుటుంబాలు ఈ క్రమబద్ధీకరణపైనే ఆశలు పెట్టుకోగా, ఇప్పుడు ఆర్థిక భారమంటూ ప్రభుత్వం చేతులెత్తేయడం గమనార్హం. గత మూడు రోజులుగా విద్యుత్ సౌధ వద్ద ఆర్టీసియన్లు చేస్తున్న సమ్మె రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టే ప్రమాదం కనిపిస్తోంది. కార్మిక శాఖ ద్వారా జరగాల్సిన చర్చలు వాయిదా పడటం, మరోవైపు సమ్మె చేస్తే ఎస్మా విధిస్తామంటూ ప్రభుత్వం బెదిరింపులకు దిగడం పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేసింది. 2017 ఒప్పందం ప్రకారం రావాల్సిన గ్రేడ్ ప్రమోషన్లు, వేతన పెంపుదల వంటి కనీస డిమాండ్లను కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో విద్యుత్ కార్మికులు వెనక్కి తగ్గేది లేదని భీష్మించుక కూర్చున్నారు.

**రిటైర్డ్ ఉద్యోగుల వేదన..**

ఉద్యోగుల సమస్యలు కేవలం సర్వీసులో ఉన్న వారితోనే ఆగలేదు. జీవితాంతం ప్రభుత్వానికి సేవలందించి, విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలనుకున్న పెన్షనర్ల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. 2023లో రిటైర్మెంట్ వయస్సు పెంచడం వల్ల ఒకేసారి 3,656 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. అయితే, వీరికి రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించడంలో ఆర్థిక శాఖ ఘోరంగా విఫలమైంది. చివరకు న్యాయం కోసం వారు హైకోర్టును ఆశ్రయించగా, జస్టిస్ రాజేశ్వర్ రావు నేతృత్వంలోని ధర్మాసనం మార్చి 23 లోపు తక్షణమే చెల్లించాలని తీర్పునిచ్చింది. అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో, కోర్టు మొట్టికాయలు వేసిన తర్వాతే 934 మందికి సుమారు రూ.50 కోట్లు చెల్లించింది. మిగిలిన 2,600 మంది పెన్షనర్లు నేటికీ తమ సొంత డబ్బు కోసం విడతల వారీ జాబితాలో వేచి చూడటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

**డీఏల పెండింగ్.. అందని ద్రాక్షగా అలవెన్సు..**

ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన కరువు భత్యం చెల్లింపుల విషయంలోనూ సర్కారు వింత పోకడలు అనుసరిస్తోంది. బకాయిలను ఏకంగా 30 విడతల్లో ఇస్తామన్న ప్రతిపాదన ఉద్యోగులకు తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. దీనివల్ల పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వచ్చే సాయం ఏ మూలకు సరిపోవడం లేదని వారు వాపోతున్నారు. అంతేకాకుండా, ఈపీఎఫ్, జీపీఎఫ్ లోన్ల దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటం, కొన్ని శాఖల్లో ట్రాన్స్‌పోర్ట్ అలవెన్సులు కోట్ల రూపాయలు బాకీ పడటంతో ఉద్యోగ వర్గాల్లో ప్రభుత్వంపై నమ్మకం సడలిపోతోంది.

**రైతు భరోసా.. ఆశలు అడియాశలు**

రైతాంగం పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఎన్నికల ప్రచారంలో ఎకరాకు రూ.15వేల పెట్టుబడి సాయం అందిస్తామని, మూడు పర్యాయాలు ఇస్తామని చెప్పిన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక ఆ హామీని నీరుగార్చారు. ఇప్పటికే రెండు సీజన్లు గడిచినా పూర్తి స్థాయిలో రైతు భరోసా అందలేదు. రుణమాఫీ ప్రక్రియలో ఉన్న గందరగోళం, సన్ వడ్లకు ఇస్తామన్న రూ.500 బోనస్ ఒక సీజన్‌కే పరిమితం కావడం రైతులను దిక్కుతోచని స్థితిలోకి నెట్టాయి. ఈ సీజన్‌కు బడ్జెట్‌లో రూ.9వేల కోట్లు కేటాయించినా, సాగు అయిపోయి కోతలు మొదలయ్యే వరకు ఊరించి, చివరికి ఒక ఎకరానికి మాత్రమే పంపిణీ చేసి చేతులు దులుపుకోవడంపై రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏప్రిల్ నెలాఖరుకల్లా అందరికీ ఇస్తామన్న మాటలు నీటిపై రాతలుగానే మిగిలిపోయాయి.

**నోటిఫికేషన్ల వేటలో నలిగిపోతున్న యువత**

తెలంగాణ వస్తే కొలువులు వస్తాయని ఆశపడ్డ నిరుద్యోగులకు నేడు నిరాశే ఎదురవుతోంది. ఎన్నికల సమయంలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలు కాకపోవడం, గ్రూప్స్ పరీక్షల నిర్వహణలో తలెత్తుతున్న గందరగోళం నిరుద్యోగ యువతను మానసిక వేదనకు గురిచేస్తోంది. ప్రభుత్వం మారితే మా బతుకులు మారుతాయి అని నమ్మి ఓటేసిన అభ్యర్థులు, నేడు వయోపరిమితి దాటిపోతుంటే ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. నిరుద్యోగ భృతి హామీ అటకెక్కింది, కొత్త నోటిఫికేషన్ల ఊసే లేదు. కేవలం కాంట్రాక్ట్ నియామకాలతో కాలం వెళ్లదీస్తూ, శాశ్వత ఉద్యోగాల భర్తీని ప్రభుత్వం విస్మరించడంపై గాంధీ భవన్, ప్రగతి భవన్ ముట్టడికి యువత సిద్ధమవుతోంది. లైబ్రరీల్లో పుస్తకాలతో కుస్తీ పడుతూ, కోచింగ్ సెంటర్ల ఫీజులు కట్టలేక వేలాది మంది యువకులు నేడు నిరసన గళం విప్పుతున్నారు.

**పేదోడి గూడుపైనే ప్రతాపమా?**

హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చే క్రమంలో ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రా పేదల పాలిట శాపంగా మారింది. చెరువుల ఆక్రమణల తొలగింపు స్వాగతించదగ్గ నిర్ణయమే అయినప్పటికీ, బడా బాబుల ఫామ్‌హౌస్‌లు, కట్టడాలను వదిలేసి కేవలం మూసీ పరివాహక ప్రాంతంలోని పేదల ఇళ్లను, ఖమ్మం వంటి జిల్లాల్లో నిరుపేదల గూడులను కూల్చివేయడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. నిర్మాణం వదిలి కూల్చివేతలకే ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది అనే భావన సామాన్య ప్రజల్లో బలపడుతోంది.

**ఆర్టీసీలో సమ్మె సైరన్..**

విద్యుత్ కార్మికులకు తోడుగా ఇప్పుడు ఆర్టీసీ కార్మికులు కూడా సమ్మె బాట పట్టారు. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్న ఎన్నికల హామీ అమలు కోసం వారు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ నెల 8న చర్చలకు యాజమాన్యం గైర్హాజరు కావడంతో, ఆగ్రహించిన యూనియన్లు ఈ నెల 23 తర్వాత ఎప్పుడైనా సమ్మెకు దిగుతామని ప్రకటించాయి. 30 వేల మందికి పైగా ఉన్న కార్మికులు రోడ్డెక్కితే రాష్ట్ర రవాణా వ్యవస్థ స్తంభించిపోయే ప్రమాదం ఉంది.

# ప్రతిపక్షాలది బురద రాజకీయం

- **వారి బురదను మాకు అంటించే యత్నం**
- **రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి**

**ఖమ్మం/హైదరాబాద్, ఏప్రిల్ 10:**

ప్రతిపక్షానికి చెందిన కొంతమంది తమకు అంటిన బురదని అధికార పార్టీకీ, అధికార పార్టీ నాయకులకు అంటించాలని చూస్తున్నారని, ఎవరు ఎన్ని కారుకూతలు కూసినా భవిష్యత్తులో ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ప్రజలు మళ్లీ దీవించడానికి సిద్ధంగా ఉన్నారని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మలో రూ.1.52 కోట్లతో నిర్మించిన ప్యాక్స్ గోదాములను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అలాగే మండలంలో 191 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.58.58 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఎవరు ఎన్ని అవాకులు చవాకులు పేలినా ఈ ప్రభుత్వం పేదవారికి అండగా ఉంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని, ధాన్యం కొన్న వారం రోజుల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. రైతును రాజును చేయడమే ప్రభుత్వ ప్రధాన సంకల్పమన్నారు. కేవలం నాలుగు నెలల్లోనే రూ.20,670 కోట్ల మేర రుణ మాఫీ చేసి చరిత్ర సృష్టించామని, ఏడాదికి ఎకరానికి రూ.12 వేలు అందిస్తూ, సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 3.80 లక్షల మందికి పాస్ పుస్తకాలు అందజేశామన్నారు. ధరణి పోర్టల్‌తో రైతులు ఇబ్బందులు పడ్డారని, దాన్ని బంగాళాఖాతంలో వేసి భూ భారతి తీసుకొచ్చామని తెలిపారు. అనంతరం వెంకటాపురంలో దేపంగి శ్రీకాంత్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో మంత్రి పాల్గొన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్, మునిసిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీవో శ్రీనివాస్, వ్యవసాయ అధికారి పుల్లయ్య, తహసీల్దార్ సైదులు, ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఏఐ, పర్యవేక్షణతో పెరిగిన ఆదాయం

- **త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ లక్ష్యంగా ఆదాయం పెరగాలి**
- **ఆయా శాఖలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశం**
- **రెవెన్యూ జనరేషన్ & రిసోర్స్ మొబిలైజేషన్ కేబినెట్ సబ్ కమిటీ సమావేశం**

**హైదరాబాద్, ఏప్రిల్ 10:**



ఏఐ వంటి ఆధునిక టెక్నాలజీ వినియోగం, వివిధ శాఖల్లో పన్నుల ద్వారా వస్తున్న ఆదాయంపై నిరంతరం సమీక్ష, పకడ్బందీ నిర్వహణతో వివిధ శాఖల్లో ఆదాయం పెరుగుదల కనిపిస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ జనరేషన్ అండ్ రిసోర్స్ మొబలైజేషన్ కేబినెట్ సబ్ కమిటీ సమావేశం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. సమావేశంలో సభ్యులు మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఏఐ టెక్నాలజీ వినియోగంతో మైనింగ్, రవాణా శాఖల్లో ఆదాయ వనరులను పెంచుకోగలిగామని డిప్యూటీ సీఎం తెలిపారు. అధికారులు మరింత పకడ్బందీగా పనిచేసి ఇసుక, క్రషర్ మైనింగ్ విభాగాల్లో అక్రమ రవాణా, ఓవర్ లోడ్ వంటి వాటిపై పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిరంతరం సమీక్షలు, పన్నుల నిర్వహణలో పకడ్బందీ చర్యల మూలంగా వాణిజ్య పన్నుల శాఖలో జీఎస్టీ దాయం గత మూడు నెలలుగా 15% పెరుగుదల కనిపించిందన్నారు. ఇదే తరహాలో రిజిస్ట్రేషన్ శాఖలో సైతం ఆదాయంలో పెరుగుదల కనిపించిందని తెలిపారు. ఆదాయ వనరులు పెంచుకునేందుకు ప్రతి శుక్రవారం రెవెన్యూ జనరేషన్ అండ్ రిసోర్స్ మొబిలైజేషన్ కేబినెట్ సబ్ కమిటీ సమావేశం క్రమం తప్పకుండా నిర్వహిస్తామని తెలిపారు. 2047వరకు త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధన లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకున్న మేరకు అన్ని శాఖలు ఆదాయ సమీకరణకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో భూముల విక్రయానికి సంబంధించి ప్రపంచస్థాయిలో ప్రచారం నిర్వహించాలని, ఈ అంశంపై అందరికీ ముందస్తుగా సమాచారం అందడం మూలంగా ఆదాయ వనరులు పెరిగే అవకాశం ఉంటుందని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. భూముల విలువ పెంపునకు సంబంధించి రిజిస్ట్రేషన్ శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే వివిధ కమిటీలు ఏర్పాటు చేసి అధ్యయనం పూర్తి చేశారు. ఆ కమిటీల నివేదికలను ముందుగా సబ్ కమిటీకి సమర్పించి ఆ తర్వాత కేబినెట్‌కు నివేదించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను భట్టి ఆదేశించారు. మెట్రో రైల్ స్వాధీనం, నిర్వహణ, ఆదాయ, వ్యయ మార్గాలపై అధికారులతో మంత్రులు సమీక్షించారు. ఎక్సైజ్, రెవెన్యూ, పరిశ్రమల శాఖలోనూ ఆదాయం పెంపునకు సంబంధించి చేపట్టిన చర్యలు, ఫలితాలపై మంత్రులు సమీక్ష చేశారు. ప్రతి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు వాటి ఫలితాలకు సంబంధించిన చర్యల నివేదికతో తదుపరి సమావేశాలకు రావాలని అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఉన్నతాధికారులు సందీప్ కుమార్ సుల్తానియా, వికాస్ రాజ్, సబ్యసాచి ఘోష్, శ్రీధర్, శశాంక పాల్గొన్నారు.

# తెలంగాణకు రెండు కొత్త ప్రాజెక్టులు

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హర్షం

**హైదరాబాద్, ఏప్రిల్ 10:**

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పదకొండేళ్లుగా తెలంగాణ అభివృద్ధికి తోడ్పాటునందిస్తోందని, ముఖ్యంగా రోడ్డు రవాణా, రైల్వే ప్రాజెక్టుల విషయంలో ప్రాధాన్యత ఇస్తూ కేటాయింపులు చేస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. తాజాగా సేతు బంధన్ పథకం కింద రూ.103 కోట్ల విలువైన ప్రాజెక్టులకు కేంద్ర రోడ్డు, రవాణా శాఖ ఆమోదం తెలపడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణకు ప్రాజెక్టులు కేటాయించినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 'సేతు బంధన్'లో భాగంగా సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సీఆరఎఫ్) కింద రూ.103 కోట్ల పనులకు కేంద్ర రోడ్డు, రవాణా శాఖ ఆమోదం తెలిపింది. నల్గొండ జిల్లా పరిధిలో నార్కట్ పల్లి మునుగోడు రైల్వే లైన్‌లోని రైల్వే ఓవర్ బ్రిడ్జికి రూ.69 కోట్లు, ఖమ్మం జిల్లా మధిరలోని రైల్వే లైన్ దగ్గర అండర్ పాస్, ఫుట్ ఓవర్ బ్రిడ్జితోపాటు అప్రోచ్ రోడ్ల అభివృద్ధికి కేంద్రం రూ.34 కోట్లు ఖర్చు చేయనుందని వివరించారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే స్థానిక ప్రజల ఇబ్బందులు తొలగిపోతాయని, రవాణా మెరుగుపడటంతోపాటు రైల్వే ప్రమాదాలు తగ్గుముఖం పట్టనున్నాయని కిషన్‌రెడ్డి తెలిపారు.

# భాగ్యనగరంలో 'ప్రేమ' ముసుగులో మతం మార్పిడి దందా

**మొదటిపేజీ తరువాయి**

అన్నదమ్ముల వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. జమీర్, అతని తమ్ముడు మిరాజ్ కలిసి ఒక పక్కా ప్రణాళికతో అమాయక యువతులను ట్రాప్ చేస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఈ అన్నదమ్ములు ఇద్దరూ ఇప్పటివరకు సుమారు ఐదుగురు హిందూ యువతులను ప్రేమ పేరుతో నమ్మించి, వారి జీవితాలతో ఆడుకున్నట్లు తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. నిందితుల్లో ఒకరైన జమీర్‌పై గతంలోనే పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదై ఉండటం గమనార్హం. ఒక మైనర్ బాలికను వేధించిన కేసులో జైలుకు వెళ్లి వచ్చినా, అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని పోలీసులు గుర్తించారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత జమీర్ తన తమ్ముడు మిరాజ్‌తో కలిసి ఈ అరాచకాలను మరింత ముమ్మరం చేశాడు. తాజాగా మరో యువతిని తన ప్రేమ వలలో వేసుకున్న జమీర్, ఆమెను లొంగదీసుకున్న తర్వాత అసలు స్వరూపాన్ని బయటపెట్టాడు. సదరు యువతిపై అఘాయిత్యానికి పాల్పడటమే కాకుండా, ఆమెను తమ మతంలోకి మారాలని బలవంతం చేస్తూ తీవ్రమైన ఒత్తిడికి గురిచేశాడు. ఒకవేళ ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే ప్రాణాలు తీస్తామంటూ అన్నదమ్ములిద్దరూ కలిసి బాధితురాలిని బ్లాక్ మెయిలింగ్ చేసినట్లు సమాచారం.

బాధితురాలు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయడంతో ఈ అన్నదమ్ముల గుట్టు రట్టయింది. రంగంలోకి దిగిన పంజాగుట్ట పోలీసులు నిందితులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ అన్నదమ్ములు కేవలం ఇద్దరే ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారా లేక వీరి వెనుక ఏదైనా పెద్ద ముఠా ఉందా అనే కోణంలో పోలీసులు లోతుగా ఆరా తీస్తున్నారు. బాధితుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉండటంతో, నిందితుల నుంచి ప్రాణహాని ఉన్న యువతులకు రక్షణ కల్పించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. నగర నడిబొడ్డున మతం మార్పిడి లక్ష్యంగా జరుగుతున్న ఇటువంటి దాడులు స్థానిక ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి.

# ఆర్టీసీ ఉద్యోగులకు తీపి కబురు

- ఈ జనవరి నుండి 2.1% డీఏ పెరుగుదల
- ప్రకటించిన రవాణా శాఖ మంత్రి పొన్నం

**హైదరాబాద్, ఏప్రిల్ 10:**

ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. వారికి సంబంధించిన ఏకైక పెండింగ్ డీఏను ప్రభుత్వం విడుదల చేసింది. జనవరి 2026 నుండి 2.1 శాతం పెరిగిన డీఏ అమలులోకి వచ్చింది. దీంతో సవరించిన డీఏ వల్ల 52.8 శాతానికి చేరింది. జనవరి నుండి ఇవ్వాల్సిన పెండింగ్ డీఏలు వచ్చే మూడు నెలలకుగాను ఒక్కో నెలలో విడుదల చేయనున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీలో పెండింగ్ పనులు, అభివృద్ధి కార్యక్రమాలపై ఆర్‌ఎంలతో మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం సమావేశం నిర్వహించారు. పెండింగ్ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రభుత్వంలో మొదటి నుండి ఆర్టీసి సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌల్యభం కేంద్రంగా పనిచేస్తున్నదన్నారు. సంస్థకు ప్రధానంగా కార్మికుల సంక్షేమంపై వారికి సంబంధించిన ఆరోగ్య సంరక్షణకు హాస్పిటల్ అభివృద్ధి, కారుణ్య నియామకాలు, దీర్ఘకాలంగా తొలగింపునకు గురైన వారిని త్రీమెన్ కమిటీ ద్వారా తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవడం, కొత్త నియామకాలు చేపట్టి పని భారం తగ్గించడం, కొత్త బస్సులు కొనుగోలు వంటి అనేక కార్యక్రమాలు చేస్తున్నదని ఆయన వివరించారు. పెండింగ్‌లో ఉన్న డీఏ 2.1 శాతం పెంచడం వల్ల గతంలో ఉన్న 50.7 శాతం నుండి 52.8 శాతానికి పెరిగిందన్నారు. చివరగా జూలై 2025లో 2.1% డీఏను రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. జూలై 2025లో 48.6% నుండి 50.7%కి పెరగగా ప్రస్తుతం పెరిగిన 2.1 శాతం డీఏతో 52.8%కి చేరింది. మే 2024లో ఆర్‌పీఎస్2017 అమలు తరువాత ఉద్యోగులకు చెల్లించాల్సిన డీఏ బకాయిలు లేవు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎండీ నాగిరెడ్డిలు ఆర్టీసీ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. డీఏ ప్రకటించడం పట్ల మంత్రి పొన్నంను ఎండీ, ఇతర ఉన్నతాధికారులు అభినందించారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఆర్టీసీ ఉద్యోగికీ ఇది వర్తిస్తుందని, లైఫ్ లైన్‌గా ఉన్న ఆర్టీసీని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లలా కృషి చేయాలని మంత్రి సూచించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్మికుల సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయని ఎండీ నాగిరెడ్డి చెప్పారు. ఈ సమావేశంలో ఈడీలు సిహెచ్.వెంకన్న, ఖుస్రో షా ఖాన్, రాజశేఖర్, సాల్మన్, ఎఫఏ విజయపుష్ప, సీడీఎం శ్రీధర్, సీపీఎం ఉషాదేవి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్-విజయవాడ మధ్య కొత్త విమాన సర్వీసు

**మొదటిపేజీ తరువాయి**




లక్ష్యంతో ఫ్లై91 సంస్థ తన కార్యకలాపాలను విస్తరించింది. కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ నూతన సర్వీసును శ్రీకాకుళం నుంచి వర్చువల్గా పచ్చ జెండా ఊపి శుక్రవారం ప్రారంభించారు. తక్కువ ధరలో వేగవంతమైన ప్రయాణాన్ని అందించడమే ఈ సంస్థ ప్రధాన ఉద్దేశం. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా టైర్ 2, టైర్3 నగరాలను అనుసంధానించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రాంతీయ కనెక్టివిటీని పెంచడం ద్వారా సామాన్యులు కూడా విమానం ఎక్కాలన్న ప్రధానమంత్రి కల నిజమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విజయవాడహైదరాబాద్ మధ్య రద్దీ దృష్ట్యా ఈ సర్వీస్ ఎంతో ఉపయోగపడుతుందని, విమాన ప్రయాణం కేవలం 50 నిమిషాల నుంచి గంటలో పూర్తవుతుందని తెలిపారు. హైదరాబాద్లో ఐటీ రంగం, విజయవాడలో వ్యాపార రంగాలు బలంగా ఉన్న నేపథ్యంలో ఈ విమాన సర్వీస్ వ్యాపారవేత్తలకు వరంలా మారనుంది. ఈ సంస్థ ప్రధానంగా తక్కువ దూరం ఉండే నగరాల మధ్య సర్వీసులను నడుపుతోంది. తెలుగు రాష్ట్రాల్లో తమ నెట్వర్క్ ను పెంచుకోవడం ద్వారా ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ కొత్త సర్వీసుతో విజయవాడ, హైదరాబాద్ ప్రజలకు రవాణాపరంగా మరిన్ని వెసులుబాట్లు కలగనున్నాయి.

# విద్యా రంగం బలోపేతానికి కేంద్రం కృషి

**మొదటిపేజీ తరువాయి**



డాక్టర్ ఎంసీఆర్ హెచఆర్డీ ఇన్‌స్టిట్యూట్‌లో హైదరాబాద్ జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం శుక్రవారం జరిగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సమావేశంలో హైదరాబాద్‌లో ఉన్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అన్ని శాఖలు ప్రజలకు అందిస్తున్న పౌరసేవలపై సమీక్ష నిర్వహించామని చెప్పారు. ముఖ్యంగా విద్య, వైద్యం, జీవన ప్రమాణాలు, హైదరాబాద్ మెట్రో వాటర్ సరఫరా వంటి అనేక అంశాలపై జరుగుతున్న పనులను సమీక్షించామన్నారు. ఈ సమావేశం చాలా ఉపయోగకరంగా జరిగిందన్నారు. వైద్య రంగం బలోపేతం కోసం చర్యలు తీసుకుంటున్నామని, హైదరాబాద్‌లోని హాస్పిటల్స్‌లో డయాలిసిస్ సెంటర్లు, వ్యాక్సినేషన్ సదుపాయాలు, ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని, ఇవన్నీ సమర్థంగా అమలు అవుతున్నాయా లేదా అన్నదానిపై నిరంతరం పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. వచ్చే మూడు నెలల కార్యాచరణపై స్పష్టమైన ప్రణాళిక రూపొందించామన్నారు. హైదరాబాద్ ఒక స్టేట్ కేపిటల్‌గా, దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం అని, దీనికి అవసరమైన తాగునీటి సమస్యల పరిష్కారం, రోడ్డు కనెక్టివిటీ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, మహిళా సంక్షేమం వంటి అన్ని అంశాలపై దృష్టిసారిస్తున్నామని, అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రతి సమస్యపై చర్చించి పరిష్కార మార్గాలు కనుగొంటున్నామని వివరించారు. వేసవి నేపథ్యంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామని, జీహెచఎంసీ, మెట్రో వాటర్, విద్యా శాఖలు కలిసి అవసరమైన చర్యలు తీసుకుంటున్నాయని, పిల్లలకు పాఠశాలల్లో అవసరమైన సదుపాయాలు కల్పించాలని విద్యా శాఖకు సూచించామన్నారు. అదేవిధంగా వర్షాకాలానికి ముందస్తు ఏర్పాట్లపై కూడా దృష్టి పెట్టామని, డ్రైనేజీ సిస్టమ్, పైప్‌లైన్స్, ఓపెన్ నాలాలు, వరద నీటి ప్రవాహ మార్గాలు వంటి వాటిని సమీక్షించి అవసరమైన మరమ్మతులు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని అన్ని మాన్యువల్స్, వ్యవస్థలను చెక్ చేయాలని సూచించామన్నారు. రవాణా శాఖతో కలిసి హైదరాబాద్‌లో కొత్త ఆడిటోరియం నిర్మాణంపై కూడా చర్చించామని, ఆ ప్రదేశాన్ని శనివారం పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని కిషన్‌రెడ్డి తెలిపారు. నగర అభివృద్ధి కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ, హైదరాబాద్‌ను మరింత అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దడానికి కట్టుబడి ఉన్నామన్నారు. హైదరాబాద్ ఒక సైంటిఫిక్ ఎడ్యుకేషన్, రీసెర్చ్, ఐటీ హబ్‌గా ఉందని, ఇది మరింతగా పరిశోధనలో అభివృద్ధి చెందాల్సి ఉన్నందున నేషనల్ సైన్స్ సెంటర్‌ను కూడా అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అంతేకాక ఇక్కడ అనేక రకాల టూరిజం అవకాశాలు ఉన్నందున టూరిజం అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టామని, అనేక కొత్త ఇన్‌స్టిట్యూషన్స్‌ను కూడా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకరించి, సరైన ప్రణాళికతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ద్వారా హైదరాబాద్ నగర అభివృద్ధికి అనేక ప్రాజెక్టులు తీసుకొస్తున్నామని, హైదరాబాద్ నుంచి బెంగళూరు, చెన్నై, పుణే నగరాలకు V □స్పీడ్ రైలు, ఎలివేటెడ్ కారిడార్‌లు నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని కూడా వివరించారు. ఇవి తెలంగాణ అభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారనున్నాయన్నారు. దేశవ్యాప్తంగా ప్రకటించిన ఏడు హై స్పీడ్ రైల్ కారిడార్లలో మూడు హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకుని అభివృద్ధి చెందడం తెలంగాణకు, ముఖ్యంగా హైదరాబాద్‌కు లభించిన గొప్ప గుర్తింపు అని పేర్కొన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రకారం ప్రతిపాదనలు పంపిస్తే వాటిని కేంద్రం ఆమోదిస్తుందని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం అమలు చేస్తే మంచి ఫలితాలు సాధించగలమని అన్నారు. సమావేశంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్, మెట్రో వాటర్ బోర్డు అధికారులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

**సెంట్రల్ ట్రైబల్ వర్సిటీ, ఐఐటీ మధ్య ఎంవోయూ**

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, డీఆర్‌డీవో మాజీ చైర్మన్ డాక్టర్ జి.సతీష్ రెడ్డి సమక్షంలో ఐఐటీ హైదరాబాద్, ములుగు జిల్లాలోని సమ్మక్కసారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం (ఎసఎస్‌సీటీయూ) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి. ఎసఎస్‌సీటీయూ వీసీ ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా కొత్త పాఠ్య ప్రణాళికలను రూపొందించనున్నారు. అలాగే అధ్యాపకులకు శిక్షణ, మార్గదర్శకత్వం అందించి సంస్థాగత సామర్థ్యాన్ని పెంపొందించనున్నారు. ఎసఎస్‌సీటీయూలో పరిశోధనలను ప్రోత్సహించేందుకు ప్రయోగశాల మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంతోపాటు ఇంటర్న్‌షిప్, వర్క్‌షాప్, నిపుణుల ఉపన్యాసాలు నిర్వహించి విద్యార్థులు, అధ్యాపకుల నైపుణ్యాలను మెరుగుపరచనున్నారు. అదనంగా, ఎసఎస్‌సీటీయూ అధ్యాపకులకు ఐఐటీ హైదరాబాద్ ప్రత్యేక శిక్షణ అందించనుంది. బోధనలో మెళకువలు పెంపొందించేందుకు కార్యశాలలు, సెమినార్లు, అతిథి ఉపన్యాసాలను నిర్వహిస్తారు. 202627 విద్యాసంవత్సరం నుంచి సాంకేతిక కోర్సుల నిర్వహణకు ఐఐటీ హైదరాబాద్ సహకారం అందిస్తుంది. ఈ క్రమంలో కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో బీటెక్, మ్యాథమెటిక్స్ అండ్ కంప్యూటింగ్‌లో బీఎస్, కంప్యూటర్ సైన్స్ అండ్ డేటా అనలిటిక్స్ బీఎస్ వంటి కోర్సులు ప్రారంభించనున్నారు. ఈ కోర్సులను బోధించే అధ్యాపకులకు శిక్షణ బాధ్యతను ఐఐటీ హైదరాబాద్ చేపడుతుంది. ఐఐటీ హైదరాబాద్ మార్గదర్శకత్వంలో నిర్వహించే అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు, ముఖ్యంగా తెలంగాణ విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది. మారుమూల ప్రాంతంలో ఉన్న ఈ కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం మరింత అభివృద్ధి చెందుతూ ప్రాంతీయ విద్యాభివృద్ధికి దోహదం చేయనుంది.

## కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారో

హైదరాబాద్, ఏప్రిల్ 10: కాళేశ్వరాన్ని వినియోగంలోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రెండున్నరేళ్లు పంటలు ఎండబెట్టారని ఆరోపించారు. ఇప్పటికే ఈ నిర్ణయం తీసుకుని ఉంటే రైతులకు మేలు జరిగి ఉండేదన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ క□మీషన్ల కోసమే ఇప్పుడు కాళేశ్వరానికి మరమ్మతులు అంటున్నారా అని మండిపడ్డారు. మున్సిపల్, అర్బన్ ఫారెస్ట్రీలో తీవ్రమైన అవినీతి జరుగుతోందన్నారు. రియల్ ఎస్టేట్ కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో హైదరాబాద్‌కు నష్టం చేయవద్దని కోరారు. అలాగే జీహెచఎంసీలో తీవ్ర అవినీతి జరుగుతోందని కవిత ఆరోపించారు. అనేక గ్రామాలు జీహెచఎంసీ పరిధిలో కలిసినా సరైన అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు. హెచఎండీఏ పరిధిలో రూ.35 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టారని, ఆ మొత్తాన్ని హైదరాబాద్ అభివృద్ధికి ఉపయోగించలేదని కవిత ఆరోపించారు. హెచఎండీఏకు చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని గుర్తు చేశారు. 2017 నుంచి 2021 వరకు రూ.480 కోట్ల పనులను నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని, రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక మరో రూ.1,140 కోట్లను అదే పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని వెల్లడించారు. ఇది ఆర్థిక శాఖ నిబంధనలకు వ్యతిరేకమన్నారు. రూ.50 కోట్ల టెండర్ వేస్తే దాదాపు 50 శాతం తిరిగి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని, కానీ నామినేషన్ పద్ధతి అవినీతికి దారితీస్తోందని ఆరోపించారు. నర్సరీ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న ఆరు వేల మంది స్కిల్డ్ లేబర్‌కు రూ.23,800లు ఇవ్వాల్సి ఉందని కవిత తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో ఒక కంపెనీపై సీఎం రేవంత్ రెడ్డి సిట్ వేయించారని, తర్వాత ఏమైందో తెలియాలని ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డులో గత ప్రభుత్వం ఇచ్చిన కాంట్రాక్టును రేవంత్ రెడ్డి సీ¾ఎం అయ్యాక కూడా కొనసాగిస్తున్నారని విమర్శించారు. దీనిపై ఆరోపణలు చేసిన రేవంత్ దీనిని ఎలా కొనసాగిస్తారన్నారు. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌పై ముఖ్యమంత్రి దృష్టి పెడుతున్నారని, సీఎం దగ్గర బ్యాగులు మోసే వ్యక్తి చెప్పినట్టు మాత్రమే పనులు జరుగుతున్నాయని కవిత ఆరోపించారు. జీహెచఎంసీ అంటే గుంపు మేస్త్రి పాలనలో జరుగుతున్న మహా అవినీతి అని వ్యాఖ్యానించారు. ఈనెల 25న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 21 కమిటీలు వేశామని కవిత చెప్పారు. 500 మంది వలంటీర్లు సేవలందిస్తారని తెలిపారు. కాగా, మహిళా బిల్లు అమలు కాకపోవడంతో 12 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు నష్టపోయారని చెప్పారు.

## లొంగిపోయిన 42 మంది మావోయిస్టులు..

**హైదరాబాద్**

తెలంగాణలో మావోయిస్టుల కార్యకలాపాలు క్రమంగా తగ్గుముఖం పడుతుండగా, తాజాగా భారీ సంఖ్యలో మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి సమక్షంలో మొత్తం 42 మంది మావోయిస్టులు తమ ఆయుధాలను వదిలి ఈరోజు జనజీవన స్రవంతిలోకి చేరారు. లొంగిపోయిన వారిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ స్థాయి కలిగిన కేశాలు వంటి కీలక నేతలు ఉండటం విశేషం.

ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, గత ఏడాదిన్నర కాలంలోనే మొత్తం 763 మంది మావోయిస్టులు హింసా మార్గాన్ని వీడి ప్రభుత్వానికి లొంగిపోయారని వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో పోలీసుల కూంబింగ్ కార్యకలాపాలు ముమ్మరం కావడంతో, తమ రక్షణ కోసం మావోయిస్టులు తెలంగాణ పోలీసులను ఆశ్రయిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

లొంగిపోయిన వారిలో అత్యధికులు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వారేనని, తెలంగాణకు చెందిన వారు కేవలం ఒక్కరే ఉన్నారని డీజీపీ స్పష్టం చేశారు. ఒకప్పుడు సెంట్రల్ కమిటీ, స్టేట్ కమిటీల్లో తెలంగాణ వాసుల ప్రాతినిధ్యం ఎక్కువగా ఉండేదని, కానీ ప్రస్తుతం ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని ఆయన వివరించారు. సెంట్రల్ కమిటీలో 11 మంది నుంచి ఇద్దరు, స్టేట్ కమిటీలో 24 మంది నుంచి కేవలం ఇద్దరు మాత్రమే మిగిలారని, వారు కూడా త్వరలోనే లొంగిపోవాలని ఆయన పిలుపునిచ్చారు.

లొంగిపోయిన 42 మందికి పునరావాస ప్యాకేజీ కింద రూ. 1.93 కోట్ల నగదును అందజేయడంతోపాటు, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వారికి ప్రత్యేక ఆరోగ్య కార్డులను కూడా జారీ చేయనున్నట్లు డీజీపీ వెల్లడించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ పునరావాస అవకాశాలను అందిపుచ్చుకుని, అడవి బాట పట్టిన వారంతా తిరిగి రావాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# చికిత్స కంటే నివారణే మేలు

- ప్రజల్లో ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహిస్తున్నాం
- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్య వారోత్సవాలు
- యోగా సెషన్స్‌ను ప్రారంభించిన మంత్రి దామోదర్




**హైదరాబాద్, ఏప్రిల్ 10:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా.. చికిత్స కన్నా నివారణే మేలు అనే థీమ్‌తో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న యోగా సెషన్స్‌ను గచ్చిబౌలి స్టేడియం నుంచి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి యోగా చేశారు. అనంతరం ఆయుష్ విభాగం ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రులు పరిశీలించారు. యోగ కార్యక్రమంలో మంత్రి దామోదర్ మాట్లాడుతూ ఈ రోజు వరల్డ్ హోమియోపతి డే సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య వారోత్సవాలను నిర్వహిస్తున్నామని, చికిత్సకంటే నివారణే మేలు అనే లక్ష్యంతో ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. భారత దేశం ప్రపంచానికి అందించిన గొప్ప వరం యోగ అని చెప్పుకోవాలి.. ఇది కేవలం వ్యాయామం కాదు.. సంపూర్ణ జీవన విధానం.. యోగ సాధన ద్వారా శరీరం, మనసు, ఆత్మ మధ్య సమతుల్యత సాధ్యమవుతుంది అని తెలిపారు. ప్రస్తుతం మారుతున్న, వేగవంతమైన జీవన శైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం కారణంగా షుగర్, బీపీ, క్యాన్సర్ వంటి నాన్‌కమ్యూనికబుల్ వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయన్నారు. యోగ సాధన ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడటంతోపాటు మానసిక ఒత్తిడి తగ్గి జీవన నాణ్యత పెరుగుతుందని చెప్పారు. నిత్యం యోగా సాధనతో ఎన్‌సీడీల బారినపడకుండా ఉంటారన్నారు.

**చికిత్సతోపాటు రోగ నివారణకు సమాన ప్రాధాన్యత**

ప్రభుత్వం చికిత్సతోపాటు రోగ నివారణకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 30 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరికి ఉచితంగా రక్తపోటు, షుగర్ వంటి పరీక్షలను నిర్వహిస్తున్నామని, 46 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులకు సుమారు 30 రకాల పరీక్షలతో కూడిన సమగ్ర ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయిస్తున్నామని, వివరించారు. సర్వైకల్ క్యాన్సర్ నివారణ కోసం బాలికలకు హెచ్‌పీవీ టీకా పంపిణీ చేస్తున్నామని, ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందించి హెల్త్ కార్డులను అందించే దిశగా ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. కల్తీ, నాసిరకం ఆహారంపై కఠిన చర్యలు తీసుకుంటూ, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నామని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో మరింత మెరుగైన వైద్య సేవలను అందించేందుకు 145 పాలీక్లినిక్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని, బాల భరోసా కార్యక్రమం ద్వారా అయిదేళ్ల లోపు పిల్లలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయించి శారీరక, మానసిక లోపాలను ప్రాథమిక దశలోనే గుర్తించి అవసరమైన చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా ఆరోగ్య సేవలను హాస్పిటల్స్ నుంచి నేరుగా ప్రజల వద్దకు తీసుకెళ్తున్నామన్నారు. యోగ, నేచురోపతి, హోమియోపతి వంటి ఆయుష్ విధానాలను బలోపేతం చేసి ప్రజలకు సమగ్ర ఆరోగ్య సేవలను అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 750 మంది యోగ శిక్షకులను నియమించి రోజువారీ యోగ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాల ద్వారా ఇప్పటికే దాదాపు పది లక్షల మందికి యోగను పరిచయం చేయగలిగామని అన్నారు. యోగ విద్యను ప్రోత్సహించేందుకు బీఎన్‌వైఎస్ కోర్సుతోపాటు పీజీ కోర్సులను కూడా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆరోగ్యంగా ఉండడం ఆప్షన్ కాదు.. అవశ్యకం అనేది ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలన్నారు. మనం ఎంత ధనవంతులమైనా ఆరోగ్యం లేకపోతే అన్నీ వృధానే అన్నారు. పతి ఒక్కరూ యోగా.. లేదా మరేదైనా శారీరక వ్యాయామాన్ని తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలని మంత్రి దామోదర్ సూచించారు. వ్యక్తి ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది.. కుటుంబం ఆరోగ్యంగా ఉంటే సమాజం అభివృద్ధి చెందుతుంది.. ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణం కోసం మనమంతా కలిసి ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తు, ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్‌బాబు, డీఎంఈ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్, వెయ్యిమందికి పైగా విద్యార్థులు, యువత, యోగా బోధకులు పాల్గొన్నారు.




సంపాదకీయం

## మహిళా బిల్లుతో పాటు సమాజ రుగ్మతలపైనా

# చర్చించాలి!

భారతదేశం స్వాతంత్ర్యం సముపార్జించి 80వ ఏట అడుగిడబోతున్నాం. సాధించిన విజయాలకన్నా అపజయాలే ఎక్కువగా చర్చించుకోవాలి. దేశంలో నేటికి సరైన విద్యావైద్యం అందడం లేదు. పేదలు పేదలుగానే జీవిస్తున్నారు. గృహవసతి అందని ద్రాక్షగా మారింది. విద్య డబ్బున్న వారికే అందుబాటులో ఉంది. విద్యకోసం మధ్యతరగతి, పేదలు అప్పులు చేయాల్సి వస్తోంది. సరైతన వైద్యం అందుబాటులోకి రావడం లేదు. కనీసం జిల్లాకో మంచి కార్పోరేట్ తరహా ఆస్పత్రి కట్టలేకపోయారు. ఫీజు రియంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలకు వేలకోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వాలు సొంతంగా ఆస్పత్రులను నిర్మించలేక పోతున్నాయి. అన్నింటికి మించి గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా వాడేస్తున్నారు. అత్యాచారాలకు లెక్కేలేదు. మహిళల భద్రత డొల్ల అని చెప్పకతప్పదు. అమ్మాయిల అపహరణ కేసులు పెరుగుతున్నాయి. సమజాన్ని పట్టిపపీడిస్తున్న ఈ సమస్యలపై నిరంతరం చర్చించాలి. నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి.

ఈ క్రమంలో మహిళల రిజర్వేషన్లను ముందుకు తీసుకెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించేందుకు, ఆమోదిం చేందుకు ఏప్రిల్ 16న పార్లమెంటు సమావేశం కానుంది. దీనికి చట్టబద్దత కల్పించడం ద్వారా చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు కానున్నాయి. దీంతో ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మహిళా రిజర్వేషన్ల క ల సాకారం కానుంది. 2029 ఎన్నికల నుంచి ఇది అమల్లోకి రానుంది. భారత్‌లోని కోట్లాది మహిళల ఆకాంక్షలకు ఇది ప్రతిబింబంగా చూడాలి. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమి స్తుందనే మన సుదీర్ఘ నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనం. దేశ జనాభాలో దాదాపు సగం మంది మహిళలే ఉన్నా వారికి ఇన్నాళ్లూ చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం దక్కలేదు. ఈ దేశానికి వారు అందిస్తున్న సేవలు అపారమైనవే కాదు... అమూల్యమైనవి. కూడా. అయినా ఇంకా చిన్నచూపు చూస్తూనే ఉన్నారు. పిల్లను క నే యంత్రాలుగా భావిస్తున్నారు. నిజానికి ప్రతిరంగంలోనూ మహిళలు సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు ఎందరో దిక్సూచిగా నిలిచారు.

శాస్త్ర, సాంకేతిక రంగాల నుంచి ఔత్సాహిక పారిశ్రామిక రంగం వరకు, క్రీడల నుంచి రక్షణ బలగాల వరకు, సంగీతం నుంచి లలితకళల వరకు దేశాభివృద్ధిలో మహిళలే అగ్రగామిగా ఉన్నారు. కొన్నేళ్లుగా చేసిన ప్రయత్నాలు స్త్రీ సాధికారత దిశగా అనుకూల వాతావరణాన్ని సృష్టించాయి. చదువుకునేందుకు విస్తృతంగా పెరిగిన అవకాశాలు, మెరుగైన ఆరోగ్య సేవలు, విస్తరించిన ఆర్థిక సమ్మిళితత్వం, అందుబాటులోకి వచ్చిన ప్రాథమిక అవసరాలు..ఆర్థిక, సామాజిక కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యాన్ని విస్తృతం చేశాయి. అయినప్పటికీ.. సమాజంలో మహిళలు పోషిస్తున్న పాత్రకు అనుగుణంగా రాజకీయ రంగంలో, శాసనసభల్లో వారికి తగు ప్రాతినిధ్యం లభించలేదు. ఇది దురదృష్టకరం అని చెప్పుకోవాలి.


దాదాపు 80 ఏళ్ల స్వాతంత్ర్యానంతరం ఇప్పుడు ఈ కల సాకారం కాబోతున్నది. పరిపాలనలో, నిర్ణయాధికారంలో మహిళలు భాగస్వాములైతే.. వారిదైన ఆలోచనలనూ, అనుభవాలనూ జోడించడం ద్వారా ప్రజోపయోగ చర్చలు, పాలనా సామర్థ్యం మరింత మెరుగవు తాయనడంలో సందేహం లేదు. రిజర్వేషన్ల బల్లు ఆఆమోదం దక్కాక రానున్న అంటే... 2029లో లోక్‌సభ, వివిధ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగే నాటికి మహిళా రిజర్వేషన్లను అమలుచేయడం ఇక అనివార్యం కానుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళలకు దక్కాల్సిన ప్రాధాన్యాన్ని అందించేందుకు గత ప్రభుత్వాలు కూడా దశాబ్దాలుగా తమవంతు ప్రయత్నం చేస్తూ వచ్చాయి. కమిటీలు ఏర్పాటయ్యాయి. ముసాయిదా బిల్లులను ప్రవేశపెట్టారు. కానీ అవేవీ కార్యరూపం దాల్చలేదు. అయినప్పటికీ... చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తం అయింది. ఈ ఏకాభిప్రాయ స్ఫూర్తితోనే 2023 సెప్టెంబరులో నారీ శక్తి వందన్ అధీనియంను పార్లమెంటు ఆమోదించింది.

భారత చరిత్రలో ఇదో సువర్ణాధ్యాయంగా చెప్పుకోవాలి. మహిళలను శక్తివంతంగా ఎదగడానికి ఇదో ప్రయత్నంగా చూడాలి. వారికి సమున్నత గౌరవం ఇచ్చే చర్యగా భావించాలి. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ అవకాశం మన రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శనంగా చూడాలి. ఓ రకంగా ప్రపంచ దేశాలతో పోలిస్తే మనం ఎంతో ముందున్నామని చెప్పుకోవాలి. ఆచరణాత్మక రూపంలో సమానత్వానికి ప్రాతినిధ్యం ఉన్న సమాజాన్ని నిర్మించాలన్న మన రాజ్యాంగ నిర్మాతల ఆకాంక్షలను నెరవేర్చడంలో భాగంగా చేపడుతున్న ఈ ప్రయత్నం నిజంగా అభినందించదగ్గదే. శాసనవ్యవస్థల్లో మహిళల పాత్రను బలోపేతం చేయడం అంటే వారిని మనం గౌరవించుకోవడమే. వారి శక్తిని దేశానికి ఉపయోగించడమే అవుతుంది. ఒక ఇంటిని ఎలా అయితే మహిళ నిర్మిస్తుందో, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రతి మహిళకు సమాన భాగస్వామ్యాన్ని అందించే సమాజాన్ని నిర్మించడంలో మనమంతా అవకాశం ఇవ్వాలి. నిజానికి ఇది ఎప్పుడో జరగాల్సిన సత్కార్యం. మహిళల ప్రాతినిధ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఇప్పటికే జాప్యం జరిగింది. శాసన వ్యవస్థల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని దశాబ్దాల కిందటే గుర్తించినా అడుగు ముందుకు వేయలేదు. ఈ అంశంపై చర్చించారు తప్ప చట్టం చేయలేదు. జనాభాలో సగ భాగంగా ఉన్న వారి ఆకాంక్షలను మన శాసన వ్యవస్థలు ప్రతిబింబించాల్సిన అవసరం ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు లభించే ఆమోదంలో విస్తృత ఏకాభిప్రాయం ముఖ్యం. ఇక్కడ శశభిషలకు తావు లేకుండా ఏకగ్రీవంగా పార్లమెంట్ దీనిని ఆమోదించి తీరాలి. జాతీయ ప్రయోజనాలే పరమావధి అన్న సంకల్పంతో ముందుకు సాగాలి. భారతీయ మహిళల కోసం చేపడుతున్న ఈ ముఖ్యమైన కార్యక్రమానికి మద్దతు అందించాల్సి బాధ్యత అన్న పార్టీలకు ఉంది. ఇకపోతే ఇదే సందర్భంలో దేశాన్ని పట్టిపీడిస్తున్న కొన్న రుగ్మతలనైనా రూపుమాపేందుకు చర్చించాలి.

దేశంలో వేళ్లూనుకు పోయిన కులవ్యవస్తపై చర్చంచాలి. కులాల వారీగా రిజర్వేషన్లు అనేవి ఉన్నా..కులాల ఉమ్ములాటలు ఆగడం లేదు. దేశ ప్రజలంతా సమానమే అన్న భావన రావాలంటే కుల వ్యవస్థను కూకటివేళ్లతో పెరికివేయాలి. ఈ విషయంపైనా ఇటీవల పలువురు ప్రముఖులు చర్చ లేవనెత్తారు. రాజకీయ పార్టీలు దూరదృష్టితో ఆలోచిస్తే..ఇదేమంత పెద్ద సమస్య కాబోదు.

# నేడు ఇస్లామాబాద్‌లో శాంతి చర్చలు

- నగరంలో రెడ్ అలర్ట్ ప్రకటన
- భారీగా బందోబస్తు ఏర్పాటు




**ఇస్లామాబాద్, ఏప్రిల్ 10:** అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించినా.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మాత్రం తొలగిపోలేదు. సీజ్‌ఫైర్ వేళ.. శాంతి చర్చలకు పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. ఏప్రిల్ 11న శనివారం రాజధాని ఇస్లామాబాద్‌లో ఈ చర్చలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ హై అలర్ట్‌లోకి వెళ్లిపోయింది. ప్రభుత్వ భవనాలు, కీలక రహదారి మార్గాల వద్ద భద్రతా బలగాలు పహారా కాస్తున్నాయి. రాజధానిలోని రెడ్‌జోన్ చుట్టూ కట్టుదిట్టమైన భద్రత కొనసాగుతోంది. అక్కడ పరిమిత సంఖ్యలోనే జనసంచారం కనిపిస్తోంది. ఇస్లామాబాద్‌లో దేశ పార్లమెంట్, కీలక ప్రభుత్వ కార్యాలయాలు, లగ్జరీ హోటళ్లు, ఎంబసీలు, విదేశీ సంస్థల కార్యాలయాలున్న ప్రాంతాన్ని రెడ్‌జోన్‌గా పిలుస్తారు. ఈ చర్చల నేపథ్యంలో గురువారం, శుక్రవారం ఇస్లామాబాద్‌లో సెలవు ప్రకటించారు. దుకాణాలు మూతపడ్డాయి. తమ మధ్యవర్తిత్వంతోనే రెండు వారాల పాటు కాల్పుల విరమణ జరిగిందని చెప్పిన పాకిస్థాన్ (ఖజీతిబబిజీని).. ఇప్పుడు ఇరుదేశాల మధ్య శాంతిచర్చలకు ఆతిథ్యం ఇస్తోంది. ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ నేతృత్వంలోని బృందం అమెరికా తరపున చర్చల్లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఇక ఇరాన్ వైపు నుంచి విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, పార్లమెంట్ స్పీకర్ ఘాలిబాఫ్ పాక్ బయల్దేరారంటూ అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ వార్తలను ఇరాన్ ఖండించింది. వారిద్దరూ తమ రాజధాని టెహ్రాన్‌లోనే ఉన్నారని చెప్పింది. ఒకవేళ చర్చలంటూ జరిగితే.. హర్మూజ్‌పై నియంత్రణ, తమ దేశంపై ఉన్న ఆంక్షల నుంచి ఉపశమనం, తన మిత్రపక్షాలపై దాడులు చేయకూడదంటూ 10 పాయింట్ల డిమాండ్ల పైనే ఇరాన్ పట్టుబట్టే అవకాశం ఉంది. ఇక, లెబనాన్‌లోని ఇరాన్ మిత్రపక్షం హెజ్‌బొల్లా గ్రూప్‌పై ఇజ్రాయెల్ దాడులు మాత్రం ఆగడం లేదు. సీజ్ ఫైర్ ప్రకటన తర్వాతే అక్కడ మారణహోమం సృష్టించింది. అమెరికా-ఇరాన్ మధ్య ఉన్న అపనమ్మకం, ఇజ్రాయెల్ దూకుడు కారణంగా ఈ చర్చల్లో పురోగతిని ఆశించలేమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# హరివంశ్ నారాయణ సింగ్‌కు మరో ఛాన్స్

- రాష్ట్రపతి కోటాలో నామినేట్ చేసిన కేంద్రం
- మరోమారు డిప్యూటీ చైర్మన్ అయ్యే అవకాశం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా హరివంశ్ నారాయణ్ సింగ్ కొనసాగే అవకాశముంది. అనుభవజ్ఞుడైన నాయకుడిగా, నిష్పక్షపాతంగా సభను నడిపించే సమర్థత కలిగిన వ్యక్తిగా ఆయనకు గుర్తింపు ఉంది. భారత పార్లమెంట్ ఎగువసభలో అత్యంత హుందా తనం గల నేతగా పేరుగాంచిన హరివంశ్.. మరోసారి రాజ్యసభ సభ్యుడిగా కొనసాగబోతున్నారు. మాజీ ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ పదవీ విరమణతో ఏర్ప డిన ఖాళీని భర్తీ చేస్తూ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనను నామినేట్ చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 80 ప్రకారం.. సాహిత్యం, శాస్త్రం, కళలు, సామాజిక సేవ వంటి రంగాల్లో విశేష కృషి చేసిన 12 మందిని రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేస్తారు. హరివంశ్ తన కున్న సుదీర్ఘ జర్నలిజం అనుభవం, సామాజిక స్పృహతో ఈ కోటాలో ఎంపికయ్యారు. బిహార్ నుంచి జేడీయూ తరఫున ఎన్నికైన ఆయన సభ్యత్వ కాలం ఏప్రిల్ 9వ తేదీన ముగిసింది. సాధారణంగా పార్టీ కోటాలో సభ్యత్వం ముగిసిన తర్వాత తిరిగి పార్టీ టికెట్‌పైనే వస్తుంటారు. కానీ, కేంద్ర ప్రభుత్వం ఆయన సేవలను ప్రత్యేకంగా గుర్తించి రాష్ట్రపతి కోటా ద్వారా నేరుగా సభకు పంపడం గమనార్హం. రాజ్యసభ 13వ డిప్యూటీ ఛైర్మన్‌గా ఆయన పనిచేసిన తీరు అమోఘం. క్లిష్టమైన బిల్లుల చర్చ సమయంలో సభలో గందరగోళం నెలకొన్నప్పుడు, ఆయన చూపిన ప్రతిభ, నిష్పక్షపాత నిర్ణయాలు అధికార, ప్రతిపక్షాల మన్ననలు పొందాయి. హరివంశ్ నారాయణ్ సింగ్‌ను మళ్లీ సభకు పంపడం వెనుక కేంద్ర ప్రభుత్వం కొన్ని కీలక వ్యూహాలను రచించిన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎగువ సభలో ప్రతిపక్షాల బలం గణనీయంగా ఉన్నప్పుడు, సభను సమర్థవంతంగా నడపగలిగే వ్యక్తుల అవసరం ప్రభుత్వానికి ఉంటుంది. హరివంశ్ ఆ విషయంలో ఇప్పటికే తన సత్తా చాటారు. తాజా నామినేషన్‌తో ఆయన మళ్లీ రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా ఎన్నికయ్యే అవకాశముంది. నామినేటెడ్ సభ్యుడిగా ఉంటూ ఈ బాధ్యతలు చేపడితే, అది సభకు మరింత గౌరవాన్ని తెస్తుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. సీనియర్ జర్నలిస్టుగా హరివంశ్‌కున్న విలువలు, రాజకీయాలకు అతీతంగా ఆయనకు ఉన్న ఆదరణ ప్రభుత్వానికి సానుకూల అంశమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రాజకీయాల్లో హుందాతనం తగ్గుతున్న కాలంలో, హరివంశ్ నారాయణ్ సింగ్ వంటి సీనియర్ల సేవలను వినియోగించుకోవడం ప్రజాస్వామ్యానికి శుభపరిణామమని తెలిపారు. రంజన్ గొగొయ్ స్థానంలో ఓ అనుభవజ్ఞుడైన పార్లమెంటేరియన్ రావడం సభ గౌరవాన్ని మరింత పెంచుతుందనడంలో సందేహం లేదని పేర్కొన్నారు. హరివంశ్ నారాయణ్ సింగ్ మళ్లీ డిప్యూటీ చైర్మన్ బాధ్యతలు చేపడితే.. సభలో చర్చల నాణ్యత మరింత మెరుగుపడుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# కాలిన నోట్ల కట్టల వ్యవహారం

## జస్టిస్ యశ్వంత్ వర్మ రాజీనామా



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపారు. ఢిల్లీలోనితన నివాసంలో కాలిన నోట్ల కట్టలు దొరికిన ఘటనలో ఆయనను తొలగించేందుకు అభిశంసన ప్రక్రియకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది. గతేడాది మార్చి 14న ఢిల్లీ హైకోర్టు జడ్జిగా ఉన్న సమయంలో జస్టిస్ వర్మ నివాసంలో భారీగా నోట్ల కట్టలు బయటపడటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీని ఫలితంగా 2025 జులైలో లోక్‌సభలో 145 మంది, రాజ్యసభలో 63 మంది ఎంపీలు ఆయనపై అభిశంసన తీర్మానానికి నోటీసులు ఇచ్చారు. దీంతో లోక్‌సభ స్పీకర్ ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఏర్పాటును జస్టిస్ వర్మ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, ఆయన పిటిషన్‌ను జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం తోసిపుచ్చింది. అంతకుముందు సుప్రీంకోర్టు అంతర్గత కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేసినా ఆయనకు చుక్కెదురైన విషయం తెలిసిందే. దీంతో ఇక లాభం లేదనుకుని ఆయన రాజీనామా చేసినట్లు తెలుస్తోంది.

# ముంబై ఎయిర్‌పోర్టులో 29 కిలోల బంగారం సీజ్

## కెన్యా నుంచి వస్తున్న మహిళల నుంచి స్వాధీనం

**ముంబై, ఏప్రిల్ 10:** ముంబై ఎయిర్‌పోర్ట్‌లో 29 కిలోల బంగారాన్ని డీఆర్‌ఐ అధికారులు సీజ్ చేశారు. దీని విలువ సుమారు రూ.38 కోట్లు ఉండొచ్చని అధికారులు చెబుతున్నారు. కెన్యాలోని నైరోబీ నుంచి ఈ బంగారాన్ని అక్రమంగా తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే.. ముంబై విమానాశ్రయంలో భారీ ఎత్తున బంగారాన్ని అక్రమంగా తీసుకొస్తున్నారని డీఆర్‌ఐ అధికారులకు సమాచారం అందింది. దీంతో వెంటనే వారు అప్రమత్తమయ్యారు. ఆపరేషన్ ధహాబు పేరుతో విమానాశ్రయంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కెన్యాలోని నైరోబీ నుంచి వచ్చిన ప్రయాణికులను తనిఖీ చేయగా.. బంగారం బయటపడింది. కెన్యాకు చెందిన మహిళలు దుస్తులు, బ్యాగుల్లో సుమారు 29 కిలోల బంగారాన్ని దాచినట్లు గుర్తించారు. బంగారాన్ని సీజ్ చేసిన అధికారులు.. మొత్తం 26 మంది కెన్యా దేశస్థులను అరెస్ట్ చేశారు. విమానాశ్రయంలోని గ్రీన్ ఛానల్ దాటిన తర్వాత.. అధికారులను చూసి పారిపోతుండగా.. అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. పట్టుకున్న బంగారం విలువ సుమారు రూ.38 కోట్లు ఉండొచ్చని అధికారులు చెబుతున్నారు.





# రాజ్యసభ సభ్యుడిగా నితీశ్ ప్రమాణం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ శుక్రవారం రాజ్యసభ సభ్యునిగా ప్రమాణస్వీకారం చేశారు. రాజ్యసభ ఛైర్మన్ సి.పి రాధాకృష్ణన్ తన ఛాంబర్‌లో నితీష్‌కుమార్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. నితీష్‌కుమార్ హిందీలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి, రాజ్యసభ నేత జెపి నడ్డా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌లు హాజరయ్యారు. అలాగే జెడియు నేత, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజరు కుమార్ ఝా, కాంగ్రెస్ నేత జైరాం రమేష్, బిజెపి ఎంపి మాజీ కేంద్రమంత్రి అయిన రాజీవ్ ప్రతాప్ రూడీ తదితరులు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్‌డిఎ తదుపరి బీహార్ సిఎం ఎవరనేది త్వరలోనే వెల్లడించనుంది. బహుశా ఏప్రిల్ 14న కొత్త ముఖ్యమంత్రిని ఎన్‌డిఎ ఎన్నుకునే అవకాశం ఉంది.

# బడుగుల ఆశాజ్యోతి పూలే



**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** స్వతంత్ర భారతాన గాంధీజీ 'మహాత్మ' అయితే, స్వతంత్ర భార తానికి వందేళ్ళ ముందే బడుగు బలహీన వర్గాలచే 'మహాత్ముడి'గా జన నీరాజనాలు అందుకున్న సామాజిక కార్యకర్త, మేధావి, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త జ్యోతిబాపూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించిన జ్యోతి రావ్ గోవింద్ రావు పూలే అన్ని రకాలుగా బడుగు బలహీన వర్గాల ప్రజల వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు. ఏడాది వయస్సులోపే తల్లిని కోల్పోయిన పూలే ఒక మరాఠీ పాఠశాలలో ప్రాథమిక విద్యనభ్యసించి, తరువాత చదువు మానివేసి వ్యవసాయంలో తండ్రికి సాయంగా ఉండేవాడు. పుస్తక పఠనం పట్ల చాలా ఆసక్తిని కలిగి ఉన్న పూలేను చూసి ఒక ఉపాధ్యాయుడు జ్యోతి రావ్ తండ్రిని ఒప్పించి ఆయన విద్యాభ్యాసం కొనసాగేలా చేశారు. చిన్నప్పుడే మానవ హక్కుల ప్రాదమిక సూత్రాలపై జ్ఞానాన్ని సంపాదించాడు పూలే. జ్యోతిరావు లకు చిన్నప్పటి నుంచే శివాజీ అంటే అభిమానం ఎక్కువ. శివాజీ, జార్జ్ వాషింగ్టన్ జీవితవ దీక్షలు ప్రభావితం చేయకంవల్ల దేశభక్తి, నాయకత్వ గుణాలు అల టయ్యాయి. సమాజంలో సగభాగ మైన స్త్రీలు నిరక్షరాస్యులు అయితే ఈ సమాజం ఎలా అభివృద్ధి చెందుతుందని, స్త్రీలు విద్యావంతులు కావాలని ముందు తన భార్య సావిత్రీబాయిని పాఠశాలకు పంపి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. ఆనాటి సమాజంలో జరిగే బాల్యవివా హాల వల్ల చిన్నతనంలోనే వితంతువులైన మహిళలకు పునర్వివాహాలపై ప్రజల్లో చైత న్యం తీసుకువచ్చారు. దేశంలోనే మొట్టమొదటిగా 'బాలహత్య ప్రతి బంధక్ గృహ' కేంద్రాన్ని స్థాపించి, వితంతు గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచారు. సమసమాజ స్థాపనకై శ్రమించిన జ్యోతిబా పూలే 1890 నవంబర్ 28న కన్నుమూశాడు.

**(నేడు పూలే 199వ జయంతి)**

**బొడ్డు బాబురావు,**

**ఉత్తమ విద్యా సేవా అవార్డు గ్రహీత -- 8187884699**

# సోమవారం ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళ

**ప్రిన్సిపల్ ఆర్ నరేంద్రబాబు**



**వికారాబాద్, రాజముద్ర న్యూస్:** వికారాబాద్ ప్రభుత్వ పారిశ్రామిక సంస్థ ఎ.టి.సి, ఐ.టి.ఐ లో ఏప్రిల్: 13-2026 సోమవారం ఉదయం 10:00 గంటలకు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళ ( పి ఎం ఎన్ ఏ ఎం ) నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఆర్.నరేంద్రబాబు తెలిపారు. ఈ ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళ నందు వివిధ కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. ఐటిఐ, ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అప్రెంటిషిప్ మేళకు వచ్చేవారు పదవ తరగతి, ఐటిఐ మార్క్స మెమో, కుల ధృవీకరణ సర్టిఫికేట్ తో పాటు పూర్తి వివరాలతో కూడిన బయోడేటా ఫారాన్ని తీసుకొని రావాల్సిందిగా అదే విధంగా ఏదైనా సమాచారం కోసం 9177472488 ను సంప్రదించగలరు అని ప్రిన్సిపల్ ఆర్.నరేంద్ర బాబు ప్రకటనలో తెలిపారు.

# నిలువెత్తు దోపిడీ.!

- మట్టి దందా జోరు
- అక్రమ తవ్వకాలు యదేచ్చగా..



**అశ్వారావుపేట, ఏప్రిల్ 10 రాజముద్ర న్యూస్:**

అశ్వారావుపేట మండలంలో మట్టి అక్రమ దందా బహిరంగంగా సాగుతున్న తీరు తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఎక్కడ చూసినా జెసిబిలు పంట పొలాలు, చెరువులను తవ్వేస్తూ మట్టిని భారీగా తరలిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఇది నిజంగా ఒక నిలువెత్తు దోపిడీగా మారిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మండలంలో కొనసాగుతున్న మట్టి దందా జోరు రోజురోజుకు పెరుగుతోంది. కొందరు అధికారుల పేర్లు చెప్పుకుంటూ అడ్డగోలుగా మట్టిని తవ్వి అమ్ముకుంటూ భారీగా సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందిరమ్మ గృహాల పేరుతో మట్టిని తీసుకెళ్తున్నామని చెప్పినా, వాస్తవానికి అది పక్కదారి పడుతూ వ్యాపారంగా మారుతోందని స్థానికులు అంటున్నారు. అదే సమయంలో అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. వినాయకపురం, ఆసుపాక, తిరుమలకుంట, బచ్చువారి గూడెం, నారాయణపురం, తిరుమలకుంట కాలనీ, కావడిగుండ్ల గ్రామాలతో పాటు మరెన్నో ప్రాంతాల్లో ఈ దందా కొనసాగుతోంది. పగలు రాత్రి అనే తేడా లేకుండా ట్రాక్టర్లు తిరుగుతూ మట్టిని తరలిస్తున్నా అడ్డుకట్ట లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. పంట భూములు దెబ్బతింటున్నా, చెరువులు క్షీణిస్తున్నా బాధ్యత వహించాల్సిన యంత్రాంగం నిశ్శబ్దంగా ఉండటం ప్రజల్లో అసహనాన్ని పెంచుతోంది. ఎవరు అనుమతులు ఇస్తున్నారు, ఎలా ఇస్తున్నారు అన్న ప్రశ్నలకు సమాధానం కనిపించడం లేదు. మట్టి అక్రమ రవాణా వల్ల భూసంపద నష్టపోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ప్రశ్నిస్తే అధికారుల పేర్లు చెప్పి బెదిరింపులకు దిగుతున్నారని స్థానికులు చెబుతున్నారు. వెంటనే అధికారులు దృష్టి సారించి అక్రమంగా సాగుతున్న మట్టి దందాపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

- అన్నదాతకు రక్షణగా భూ భారతి
- రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేలు ఇస్తున్నాం
- గోదాముల ప్రారంభంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.కూసుమంచి మండలంలో శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,సిపి సునీల్ దత్ లతో కలిసి పర్యటించి పలు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.తొలుత వెంకటాపురం గ్రామంలో దేపంగి శ్రీకాంత్, వీరకుమారి దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం చేగొమ్మ గ్రామంలో ఒక కోటి 52 లక్షలతో నిర్మించిన 2 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గోడౌన్ లను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతులను రాజు చేసే కార్యక్రమంలో భాగంగా రైతుల సంక్షేమంతో పాటు వారి అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు.అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల మంది రైతులకు 20 వేల 670 కోట్లు రెండు లక్షల రూపాయల వరకు రుణ మాఫీ చేశామని,రైతు భరోసా ద్వారా ప్రతి ఎకరానికి 6 వేల రూపాయలు చొప్పున సంవత్సరానికి 12 వేలు ఇస్తున్నామని,సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాకు అదనంగా 500 రూపాయలు బోనస్ అందిస్తున్నామని తెలిపారు.సన్న వడ్లను ఇతర ప్రాంతాలకు పంపకుండా పట్టించి పేదలకు సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని,కొన్న వారం రోజుల్లోగా రైతుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేస్తున్నదని తెలిపారు.

**రైతులకు భరోసాగా భూ భారతి**

రైతులకు భరోసాగా భూ భారతి తీసుకొచ్చి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3 లక్షల 80 వేల మందికి కొత్త పాసు పుస్తకాలను అందజేశామని,ప్రతి అంగుళాన్ని సర్వే చేసి రైతుల పాసు పుస్తకంలో భూమి సర్వే మ్యాప్ ను ప్రింట్ చేసి భవిష్యత్ లో భూమి పంచాయతీలు రాకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.రైతులు,ఆడబిడ్డలు ఆత్మ గౌరవంతో బతికేలా,నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు,ప్రతి వర్గాన్ని ప్రభుత్వం ఆదుకుంటూ, భవిష్యత్తులో మరింత అండగా ఉంటుందని తెలిపారు.చేగొమ్మ గ్రామస్తులు కోరిన విధంగా కొండాపురం రోడ్డును రాబోయే వర్షాకాలం లోపు పూర్తి చేయిస్తానని తెలిపారు.

**పంట నిలువ కోసం గోదాముల నిర్మాణం: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

రైతులు పండించిన పంటల నిలువ కోసమే సొసైటీ ఆధ్వర్యంలో రెండు గోదాములను నిర్మించామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.వేరే జిల్లాలపై ఆధారపడకుండా రెండు వేల మెట్రిక్ టన్నుల స్టోరేజ్ కెపాసిటీ సామర్థ్యం గల గోదాములను రైతులకు అందుబాటులోకి తెచామన్నారు.పంట కోతల ఆధారంగా ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేసి, ధాన్యం కొనుగోళ్లు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసే విధంగా ఏర్పాట్లు చేశామని చెప్పారు.అనంతరం కూసుమంచి మండలానికి చెందిన 191 మంది లబ్ధిదారులకి మంజూరైన 58 లక్షల 58 వేలు సిఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పొంగులేటి,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత,పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్,హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్,డిసిఓ గంగాధర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్,తహసీల్దార్ సైదులు,ఎంపీడీఓ రాజారావు, వివిధ గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచులు,వార్డు సభ్యులు,వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# పేదల గుమ్మంలో వెలుగులు.. పరుగులు తీస్తున్న 'ఇందిరమ్మ ఇళ్లు'!



**బాన్సువాడ, రాజముద్ర న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం బాన్సువాడ డివిజన్‌లో విస్తృత స్థాయిలో అమలు అవుతూ పేద కుటుంబాల కలలను నిజం చేస్తోంది. గృహరహితులకు గౌరవ మైన శాశ్వత నివాసం కల్పించాలన్న సంకల్పంతో ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం, డివిజన్‌లోని గ్రామాలు–పట్టణాలన్నిటిలో ఒకే రీతిగా సత్తా చూపిస్తోంది.

**బాన్సువాడ డివిజన్ అంతా ఉత్సాహం**

బాన్సువాడ,ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా సాగుతోంది. మండలాల వారీగా లబ్ధిదారుల జాబితాలను ఖరారు చేసి, వారికి పునాది స్థాయి నుండి నిర్మాణం వరకూ సక్రమ మార్గదర్శకత్వం అందిస్తున్నారు. అధికారులు తరచూ ఫీల్డ్ సందర్శనలు చేస్తూ పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టుతున్నారు.

**పారదర్శకతే ప్రధాన ధ్యేయం**

లబ్ధిదారులను ఎంపిక చేసే సమయంలో రాజకీయ ప్రాధాన్యత లేకుండా పూర్తిగా పారదర్శకంగా ఎంపిక జరుగుతుండటం ప్రజల్లో నమ్మకం పెంచుతోంది. "అర్హుడే లబ్ధిదారు" అన్న ప్రభుత్వ ధోరణి బాన్సువాడ డివిజన్ అంతా చర్చనీయాంశంగా మారింది. గడపలు మారాయి... జీవితం మారింది ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా బాన్సువాడ డివిజన్‌లో శతాది కుటుంబాలు అద్దె, కూలి ఇళ్ళలోని ఇబ్బందుల నుంచి బయటపడి తమ సొంత గడపలో కొత్త ప్రారంభం చేసుకున్నారు. పిల్లల చదువు, కుటుంబ భద్రత, ఆరోగ్యం జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయి. "సొంత ఇల్లు సొంత గౌరవం" అనే మాట ఈ ప్రాంత ప్రజల మనసుల్లో నిలిచిపోతోంది. నాణ్యతతో ఇళ్లు – పర్యవేక్షణలో అధికారులు ప్రతి మండలంలో నిర్మాణాలు నాణ్యత ప్రమాణాలతో సాగుతున్నాయా అన్న దానిపై జిల్లా అధికారులు నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారు. సిమెంట్ కూలీ పనుల్లో నాణ్యత ప్లింట్ లెవెల్ చెకింగ్స రైన మెటీరియల్ వినియోగం నిర్మాణం పూర్తయ్యేవరకు నిరంతర పరిశీలన

ఇతర అంశాలపై ప్రత్యేక దృష్టి. బాన్సువాడ డివిజన్ అభివృద్ధికి ప్రతిబింబం

ఇందిరమ్మ ఇళ్ల పథకం ఈ ప్రాంతంలో అభివృద్ధికి ప్రత్యక్ష నిదర్శనం. పేదలకు పక్కా నివాసం కల్పించడం ద్వారా ప్రభుత్వం సమాజంలో సమానత్వ స్ఫూర్తిని పెంపొందిస్తోంది. గ్రామాల నుండి పట్టణాల వరకు ప్రభుత్వం చేపట్టిన ఈ సంక్షేమం ప్రతి కుటుంబంలో హర్షం నింపుతోంది.బాన్సువాడ డివిజన్‌లో ఇందిరమ్మ ఇళ్లు కేవలం ఇటుకలు–సిమెంట్ కాదు. పేదల భవిష్యత్తుకు ప్రభుత్వం అందిస్తున్న ఆత్మగౌరవం, భద్రత, ఆశల సంకేతం.

# సిసి రోడ్డు ప్రారంభం

**రామారెడ్డి రాజముద్ర న్యూస్:** రామారెడ్డి మండలం గోకుల్ తండా గ్రామంలో స్థానిక ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ సహకారంతో 10 లక్షల సిసి రోడ్లు మంజూరు చేయడం జరిగింది, శుక్రవారం రోజున గ్రామ సర్పంచ్ మోహన్ నాయక్, ఉపసర్పంచ్ రమేష్ నాయక్ సిసి రోడ్డు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.





# మున్సిపల్ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి

- ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు
- ఎదులాపురం మున్సిపల్ కమిషనర్ కు వినతి

**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** ఏదులాపురం మున్సిపాలిటీలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు 750 రూపాయల పోస్టల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ ను మున్సిపాలిటీ నుండే కట్టించాలని ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ కు వినతి పత్రాన్ని ఏఐటిసి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎదులాపురం మున్సిపాలిటీలో ఇటీవల కృష్ణ అనే ఎలక్ట్రిషన్ స్తంభం మీద నుండి ప్రమాదవశాస్తూ కిందపడినాడని , అతనికి ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం అందలేదన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఇన్సూరెన్స్ ఉంటే వారికి ఉపయోగపడుతుందని అందువల్ల మున్సిపాలిటీని వీరికి నేరుగా యాక్సిడెంట్లు ఇన్సూరెన్స్ ను చేయించాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ అమలవుతున్న పెద్దపెద్ద ప్రమాదాలు జరిగినప్పుడే ఈఎస్ఐ హాస్పటల్లో వైద్యం అందుతుందని , చిన్న ప్రమాదాలు జరిగినప్పుడు ఈఎస్ఐ కు బిల్స్ రియంబర్స్మెంట్ కొరకు దరఖాస్తు చేసుకుంటే రావటం లేదన్నారు. కనుక ఈ విషయంపై స్పందించి కార్మికులకు మున్సిపాలిటీ నుండే ఇన్సూరెన్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్న కారణంగా పని ప్రదేశాలలో కార్మికులు ఇబ్బంది పడకుండా , చలివేంద్రాలు మజ్జిగ ప్యాకెట్లను ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా కమీషనర్ నీ వినతిపత్రం ద్వారా కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటీయూసీ) జిల్లా ఉపాధ్యక్షులు అనుముల నరేందర్ రెడ్డి, విజయ్, కృష్ణ తదితరులు ఉన్నారు.

# వికారాబాద్ రెవెన్యూ ఆదనపు జిల్లా కలెక్టర్ గా వెంకటాచారి



**వికారాబాద్, రాజముద్ర న్యూస్:** వికారాబాద్ జిల్లాకు నియమితులైన రెవిన్యూ అదనపు కలెక్టర్ ఇ. వెంకటాచారి పదవీ బాధ్యతలను శుక్రవారం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకుని బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలో భూ పరిపాలన, ఆదాయ వనరుల నిర్వహణ, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ప్రజలకు అందించే రెవిన్యూ సేవలను పారదర్శకంగా, వేగవంతంగా అమలు చేసేందుకు నావంతు కృషి చేస్తానని అన్నారు. జిల్లా అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని, అన్ని శాఖలతో సమన్వయంతో పనిచేస్తామని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను ప్రాధాన్యతతో పరిష్కరించి, సేవలను సమర్థవంతంగా అందించేందుకు కృషి చేస్తామని రెవిన్యూ అదనపు కలెక్టర్ తెలిపారు.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారము జిల్లాలోని మండల కేంద్రంలో గల సాంఘీక సంక్షేమ ఎస్సి బాలుర వసతి గృహాన్ని సందర్శించి తరగతి గదులు, భోజనశాల, వంట గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహంలో వంటశాల, సామాగ్రి నిల్వగదిని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, ఆహారం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. విద్యార్థుల సంఖ్య, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగ బలోపేతానికి అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిగదిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరుశాతం, సిబ్బంది , వసతి గృహంలో ఉండే మౌలిక వసతులపై వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరము వికారాబాద్ పట్టణంలోని ఇందిరా నగర్ రేషన్ షాప్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలకు సరఫరా అవుతున్న నిత్యావసర సరుకులు, బియ్యం, చక్కెర, తదితర వస్తువుల పంపిణీ విధానాన్ని సమీక్షించారు. స్టాక్ రిజిస్టర్, పంపిణీ రికార్డులను పరిశీలించి సరుకులు సక్రమంగా అందుతున్నాయా అనే విషయాన్ని తనిఖీ చేశారు. లబ్ధిదారులకు ఏప్రిల్, మే , జూన్ మూడు నెలలకు సంబంధించి బియ్యాన్ని ఒకేసారి తూకం చేసి ఇచ్చే విధానాన్ని పరిశీలించారు. నాణ్యమైన సరుకులు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. తదనంతరము జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, వైద్య సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న చికిత్స, ఔషధాల లభ్యతపై సమగ్రంగా పరిశీలించారు. వివిధ వార్డులు, అత్యవసర విభాగం, ల్యాబ్, ఫార్మసీ తదితర విభాగాలను తనిఖీ చేశారు. రోగులకు సమయానికి, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు ఆదేశించారు. ఆసుపత్రి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అవసరమైన ఔషధాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సి వెల్ఫేర్ అధికారి జయపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రమాదేవి, డి ఎం సి ఎస్ మురళీ కృష్ణ, ప్రభుత్వ ఆసుపత్రి సుపరింతెన్డెంట్ రాజ్య లక్షి , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపా కేసు ఎత్తివేయాలి

- ఎన్ఐఏ చర్యను ఖండించిన సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్
- అక్రమ కేసు ఉపసంహరణకు డిమాండ్




**అశ్వారావుపేట, ఏప్రిల్ 10 రాజముద్ర న్యూస్:**

సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావుపై జాతీయ దర్యాప్తు సంస్థ ఉపా చట్టం కింద కేసు నమోదు చేయడాన్ని పార్టీ అశ్వారావుపేట మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు శుక్రవారం అశ్వారావుపేటలో పార్టీ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు సంయుక్త ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య వాదుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న నాయకుడిపై కేసులు నమోదు చేయడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు.ఈ నెల 22న విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేయడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## సూర్యదేవర రాజ్యలక్ష్మి మృతి



- నివాళులర్పించిన డాక్టర్ వాసిరెడ్డి రామనాథం

**బోనకల్, ఏప్రిల్ 10 రాజముద్ర న్యూస్:**

మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు సూర్యదేవర పుల్లారావు సతీమణి సూర్యదేవర రాజ్యలక్ష్మి (70) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు.మృతదేహాన్ని ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం స్థానిక నాయకులతో కలిసి సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబానికి సంతాపం తెలిపారు.

## ఉపాధి కూలీలకు ఎనిమిది వరాల పెండింగ్ డబ్బులు వెంటనే ఇవ్వాలి



- అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** వికారాబాద్ జిల్లా పరిధిలోని వికారాబాద్ మండలంలోని అనేక గ్రామాల్లో సిపిఎం బృందం పర్యటించి ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ రైతు సంఘం నాయకులు పాల్గొని మాట్లాడుతూ... పిరంపల్లి గ్రామంలో కూలీలతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. రెండు నెలలుగా గ్రామాలలో పనులు లేక కూలీలు అంత ఖాళీగా ఉన్నారని, నేటికి అనేక గ్రామాలలో ఉపాధి పనులు ప్రారంభించలేదని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే మండలాధికారులతో సమావేశలు ఏర్పాటు చేసి అన్ని గ్రామాలలో ఉపాధి పనులు ప్రారంభించే విధంగా చూడాలని సమ్మర్ సీజన్ కారణంగా కూలీలు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పని ప్రదేశాలలో టెంట్లు ఏర్పాటు చేయాలి మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలి 307 నుంచి 800 రూపాయల కూలి పెంచాలని పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న ఎనిమిది వరాల డబ్బులు వెంటనే ఇవ్వాలని, ఉపాధి పనుల పట్ల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆంక్షలు కండిషన్లు ఫోటో క్యాప్షన్ రద్దు చేయాలని తెలిపారు. పని ప్రదేశాలలో శాటిలైట్ వల్ల ఫోటో రావడం లేదు. కండ్ల క్యాప్షన్ రావడం లేదు ఫోను సిగ్నల్ రాలేకపోవడం వల్ల కూలీలు మూడు కిలోమీటర్ల దూరంలోకి వెళ్లి ఎక్కడ సిగ్నల్ వస్తే అక్కడ కూడా ఫోటో క్యాప్షన్ తీసుకోవాల్సి వస్తుందని ఎండలు ఉండడం వల్ల కూలీలు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే గమనించి ఫోటో ఆప్షన్ రద్దు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## రామారెడ్డి పీహెచ్ సిలో యోగ డే నిర్వాహన



**రామారెడ్డి రాజ ముద్ర న్యూస్:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పిహెచ్సి రామారెడ్డి లో యోగా డే నిర్వహించబడింది. ఈ సందర్భంగా పిహెచ్ సి వైద్యుడు డాక్టర్ సురేష్ మాట్లాడుతూ,రోగులు మరియు సిబ్బందికి యోగా ప్రయోజనాలపై అవగాహన కల్పించబడింది. ప్రతి రోజు యోగా చేయడం ద్వారా ఆరోగ్యకరమైన జీవితం పొందవచ్చు. యోగా మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. యోగా కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది. యోగా హృదయ సంబంధిత సమస్యల నుండి రక్షిస్తుంది. యోగా శరీరానికి లవచికత (స్ట్రెచింగ్) పెంచుతుంది. యోగా నిద్రలేమి సమస్యలను తగ్గిస్తుంది. అందరూ రోజుకు కనీసం 45 నిమిషాలు యోగా చేయడం అలవాటు చేసుకోవాలి.ఈ కార్యక్రమం లో డాక్టర్ చైతన్య ఆయుష్ మెడికల్ ఆఫీసర్, ల్యాబ్ టెక్నాషియన్ పవన్, హెల్త్ సూపెర్వైసోర్ జానకి, ఏ నేమ్స్, పేషెంట్స్ ఉన్నారు.


## ముగిసిన వార్డు సభ్యుల శిక్షణా తరగతులు

**శిక్షకులను అభినందించిన ఎంపిడిఓ రాజారావు**



**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** గ్రామీణాభివృద్ధి,పారదర్శక పరిపాలన,పంచాయితీ రాజ్ వ్యవస్థలో వార్డు సభ్యుల పాత్రపై అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసిందని కూసుమంచి ఎంపిడిఓ రాజారావు అన్నారు.మండలంలోని గట్టుసింగారం రైతు వేదికలో శుక్రవారం నిర్వహించిన పలు గ్రామ పంచాయితీల వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించడం, నిధుల వినియోగం, ప్రజా సమస్యల పరిష్కారం,పారిశుధ్య చర్యలు సంక్షేమ పథకాల అమలు అంశాలపై శిక్షకుల ద్వారా సభ్యులకు వివరించినట్లు వెల్లడించారు.ప్రజలతో సమన్వయం పెంపొందించుకుని పారదర్శకంగా పని చేయాలని సభ్యులకు సూచించారు.శిక్షకులుగా వ్యవహరించిన పంచాయితీ కార్యదర్శిలు కొత్తపల్లి ఉపేందర్,సాలె ఉపేందర్ ను ప్రత్యేకంగా అభినందిస్తూ,వార్డు సభ్యులకి శిక్షణా సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులు,కార్యదర్శులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి..తిరుపతి సూపర్ లగ్జరీ బస్సు చార్జీల తగ్గింపు



**సత్తుపల్లి, రాజముద్ర న్యూస్:**

సత్తుపల్లి నుండి తిరుపతి వెళ్లే సూపర్ లగ్జరీ బస్సుల చార్జీలను తగ్గించినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సెక్టార్‌లో నడిచే సూపర్ లగ్జరీ బస్సులకు 16 శాతం నుండి 40 శాతం వరకు రాయితీలు అమల్లోకి తీసుకువచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ రాయితీల ప్రకారం గుంటూరు–తిరుపతి మార్గంలో 18 శాతం (రూ.110), చిలకలూరిపేట–తిరుపతి మార్గంలో 19 శాతం (రూ.100), ఒంగోలు–తిరుపతి మార్గంలో 22 శాతం (రూ.30), నెల్లూరు–తిరుపతి మార్గంలో 24 శాతం (రూ.20), నాయుడుపేట–తిరుపతి మార్గంలో 33 శాతం (రూ.30), శ్రీకాళహస్తి–తిరుపతి మార్గంలో 40 శాతం (రూ.20) రాయితీలు ప్రకటించినట్లు తెలిపారు. సత్తుపల్లి డిపో పరిధిలోని భక్తులు తిరుపతి ప్రయాణానికి ఈ ప్రత్యేక రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

## దొంతికుంట వివాదం.!

- దొంతికుంట చెరువు సర్వే తేలని అనిశ్చితి
- రికార్డుల తారుమారుపై పెరుగుతున్న ఆందోళన
- కబంధహస్తాల నుండి కాపాడాలంటున్న ప్రజలు

**అశ్వారావుపేట, ఏప్రిల్ 10 రాజముద్ర న్యూస్:**

అశ్వారావుపేట పట్టణంలో ఉన్న దొంతికుంట చెరువు భవిష్యత్తుపై అనిశ్చితి కొనసాగుతోంది. చెరువు సర్వే పూర్తయ్యిందా లేదా అనే విషయం స్పష్టత లేకపోవడంతో స్థానికుల్లో ఆవేదన వ్యక్తమవుతోంది. ఇదే సమయంలో రికార్డులు తారుమారయ్యాయని, భద్రపరచుకున్నట్లుగా చర్చలు వినిపిస్తున్నాయని ప్రజలు చెబుతున్నారు.చెరువు చుట్టూ ఉన్న భూములు, పరిధి విషయాల్లో గందరగోళం నెలకొనడంతో అసలు ఎంత భూమి ఉంది, ఎంత ఆక్రమణకు గురైంది అన్నది తేల్చాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. రెండు శాఖల మధ్య సమన్వయం లోపం కారణంగా సమస్య మరింత జఠిలమైందని విమర్శలు వినిపిస్తున్నాయి.దొంతికుంట చెరువును కబంధహస్తాల నుండి విముక్తి కల్పించాలని, ఉన్నదాన్నైనా కాపాడాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు. చుట్టూ పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసి తక్షణమే సర్వే పూర్తి చేయాలని, చెరువును రక్షించి అభివృద్ధి దిశగా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



## చలి వేంద్రం ఏర్పాటు చేసిన మన ఊరు.. మన వాడ యూత్



**సత్తుపల్లి రాజముద్ర న్యూస్:**


పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలో ఎండల తీవ్రత దృష్ట్యా "మన ఊరు.. మన వాడ" యూత్ ఆధ్వర్యంలో గ్రామ సెంటర్‌లో చలి వేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని హైస్కూల్ హెచ్ఎం నాగేశ్వరరావు ప్రారంభించారు.చలి వేంద్రంతో గ్రామస్తులు, ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తూ యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తిరుమలరావు, శ్రావణ్ కుమార్, యూత్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత కార్యక్రమానికి సన్నాహాలు




**అశ్వారావుపేట, ఏప్రిల్ 10రాజముద్ర న్యూస్:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా తెలంగాణ డీజీపీ ఆదేశాల మేరకు ఈ నెల 13వ తేదీ నుండి రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో అశ్వారావుపేట మండల స్థాయి కమిటీ ఎంపీడీవో కార్యాలయంలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ సమావేశంలో తహసీల్దార్, మండల విద్యాధికారి, పోలీసు అధికారులు ఎస్సై యయాతి రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో మొదటి రోజు గ్రామ స్థాయిలో రహదారి భద్రత కమిటీలను ఏర్పాటు చేసి సభ్యులతో ప్రమాణం చేయించనున్నారు. రెండో రోజు అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహాల వద్ద రహదారి భద్రత ప్రతిజ్ఞలు నిర్వహించి ప్రమాద ప్రదేశాలను గుర్తించడం, రహదారి సూచనలు మెరుగుపరచడం వంటి చర్యలు చేపడతారు. మూడో రోజు పిల్లల రహదారి భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, పాఠశాలల సమీపంలో వేగ నియంత్రణ వంటి అంశాలపై దృష్టి సారించనున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై చైతన్యం పెంపొందించి ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా అధికారులు తెలిపారు.



# తొలి తరం క్రికెటర్ గోపీనాథ్ కన్నుమూత

**చెన్నై:** భారత తొలి టెస్టు విజయంలో సభ్యుడు, నాటి జట్టులో గురువారం నాటికి సజీవంగా ఉన్న మాజీ క్రికెటర్ సీడీ గోపీనాథ్ (96) గురువారం చెన్నైలో కన్నుమూశారు. 1930లో నాటి మద్రాస్ (చెన్నై)లో పుట్టిన గోపీనాథ్.. 21 ఏండ్లకే అరంగేట్రం చేసి తొలి మ్యాచ్‌లోనే అర్థ శతకం సాధించారు. తొలి టెస్టు విజయం కోసం 25 టెస్టులు వేచిచూసిన భారత జట్టు.. 1952 ఫిబ్రవరిలో విజయ్ హజారే సారథ్యంలో చిదంబరం స్టేడియం వేదికగా చెన్నైతో జరిగిన ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లోని ఆఖరి టెస్టును గెలిచింది. ఆ జట్టులో గోపీనాథ్ (మ్యాచ్‌లో 35 రన్స్ చేశారు) సభ్యుడు. గోపీనాథ్ మరణంతో భారత క్రికెట్‌లో ఒక శకం ముగిసినైట్టైంది. భారత్ తరఫున ఆయన 8 టెస్టులు ఆడారు.



# ఫైనల్‌కు గోయట్..

## హన్సిక, నేహాకు కాంస్యాలు

**బిష్కెక్ :** కిర్గిస్థాన్‌లో జరుగుతున్న సీనియర్ ఆసియా రెజ్లింగ్ చాంపియన్‌షిప్స్‌లో భారత మహిళా రెజ్లర్ మీనాక్షి గోయట్ ఫైనల్‌కు చేరి పతకాన్ని ఖాయం చేసింది. 53 కిలోల విభాగం సెమీస్‌లో ఆమె.. సియెయోంగ్ పార్క్ (దక్షిణ కొరియా)పై గెలిచి ఫైనల్‌లో అడుగిడింది. 55 కిలోల విభాగంలో హన్సిక, 59 కిలోల క్యాటగిరీలో నేహా కాంస్య పోరులో తమ ప్రత్యర్థులను చిత్తుచేసి కాంస్యాలు సాధించారు.

# బాక్సర్ల పసిడి పంచ్..

## మీనాక్షి, ప్రీతి, అరుంధతి, ప్రియాకు స్వర్ణం

## అల్ఫియా, జైస్మీన్‌కు రజతం



**ఉలన్‌బాతర్ (మంగోలియా) :** ఏషియన్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత మహిళా బాక్సర్లు పతకాల పంట పండించారు. గురువారం ఫైనల్ బరిలో నిలిచిన ఆరుగురిలో ఏకంగా నాలుగు స్వర్ణాలు, రెండు రజతాలతో సత్తాచాటారు. మీనాక్షి హుడా (48 కిలోలు), ప్రీతి పవార్ (54 కి.), ప్రియా గంఘాస్ (60 కి.), అరుంధతి చౌదరి (70 కి.) పసిడి పంచ్‌లు విసరగా అల్ఫియా (80o కి.), జైస్మీన్ లంబొరియా (57 కి.) ఫైనల్‌లో ఓడినా రజతాలు గెలుచుకున్నారు.గురువారం తొలి పోరులో మీనాక్షి తన జోరును కొనసాగిస్తూ 5-0తో నొముందరి అమగలన్ (మంగోలియా)ను చిత్తు చేసింది. ఆ తర్వాత ప్రీతి సైతం అదే దూకుడుతో టోక్యో ఒలింపిక్స్ కాంస్య పతక విజేత హువాంగ్ సియావొ-వెన్ (చైనీస్ తైపీ)పై గెలిచి పసిడి సంబురాన్ని డబుల్ చేసింది. ఆ ఇద్దరి బాటలోనే నడిచిన ప్రియా.. 3-0తో వొన్ ఉన్-గ్యాంగ్ (ఉత్తర కొరియా)ను ఓడించగా అరుంధతి 4-1తో కజకిస్థాన్ బాక్సర్ సీడిష్‌పై నెగ్గింది. ఇదిలాఉండగా టోర్నీ ఆసాంతం రాణించిన జైస్మీన్ ఫైనల్‌లో 0-5తో పున్రివి (థాయ్‌లాండ్) చేతిలో ఓటమి పాలవ్వగా అల్ఫియా.. 0-5తో ఇస్లాంబెకొవ(కజికిస్థాన్) సైతం పరాజయం చవిచూసింది. ఈ టోర్నీలో భారత్ ఇప్పటిదాకా నాలుగు స్వర్ణాలు, రెండు రజతాలు, 4 కాంస్యాలతో మొత్తం పది పతకాలు సాధించింది. పురుషుల విభాగంలో విశ్వనాథ్ (48 కి.), సచిన్ (60 కి.) శుక్రవారం తమ ఫైనల్స్ మ్యాచ్‌లు ఆడనున్నారు.

# రాయల్స్ విధ్వంసం



## ఆర్సీబీపై ఆర్ఆర్ ఘనవిజయం!

- 202 పరుగుల భారీ లక్ష్యాన్ని ఊదినేసిన ఆర్ఆర్
- సుడిగాలి ఇన్నింగ్స్‌తో చెలరేగిన వైభవ్ సూర్యవంశీ
- ధ్రువ్ జురెల్ బాధ్యతాయుత ఇన్నింగ్స్
- వృథా అయిన రజత్ పాటిదార్ (63) అర్ధసెంచరీ
- తేలిపోయిన ఆర్సీబీ బౌలర్లు.. 12 బంతులు మిగిలి ఉండగానే విజయం



**గువహాటి, ఏప్రిల్ 11:** ఐపీఎల్ టోర్నీలో భాగంగా గువహాటిలోని బర్సపరా స్టేడియం వేదికగా శుక్రవారం జరిగిన 16వ లీగ్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ (ఆర్సీబీ) పై రాయల్స్ (ఆర్ఆర్) ఆరు వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించింది. భారీ లక్ష్య ఛేదనలో ఆర్ఆర్ కుర్రాళ్లు వైభవ్ సూర్యవంశీ, ధ్రువ్ జురెల్ ఆకాశమే హద్దుగా చెలరేగారు. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఆర్ఆర్.. ముందుగా ప్రత్యర్థిని భారీ స్కోరుకే పరిమితం చేసినా, బ్యాటింగ్ లో అసాధారణ సత్తా చాటి 18 ఓవర్లలోనే లక్ష్యాన్ని సునాయాసంగా చేరుకుంది.

### కోహ్లీ మెరుపులు.. పాటిదార్ నిలకడ

తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 201 పరుగుల భారీ స్కోరు చేసింది. ఓపెనర్ విరాట్ కోహ్లీ కేవలం 16 బంతుల్లోనే 32 పరుగులు చేసి జట్టుకు అదిరిపోయే శుభారంభం అందించాడు. ఆ తర్వాత రజత్ పాటిదార్ (40 బంతుల్లో 63) బాధ్యతాయుతమైన అర్ధసెంచరీతో ఇన్నింగ్స్ కు వెన్నెముకలా నిలిచాడు. చివర్లో వెంకటేష్ అయ్యర్ కేవలం 15 బంతుల్లోనే అజేయంగా 29 పరుగులు రాబట్టడంతో ఆర్సీబీ స్కోరు బోర్డు 200 దాటింది. ఆర్ఆర్ బౌలర్లలో రవి బిష్ణోయ్ (2/32), జోఫ్రా ఆర్చర్ (2/33), బ్రిజేష్ శర్మ (2/37) తలా రెండు వికెట్లు పడగొట్టి ఆర్సీబీని కట్టడి చేసే ప్రయత్నం చేశారు.

### సూర్యవంశీ విధ్వంసం.. జురెల్ ఫినిషింగ్ టచ్

202 పరుగుల కఠిన లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్ఆర్‌కు వైభవ్ సూర్యవంశీ ఊహించని విధ్వంసకర ఆరంభాన్ని ఇచ్చాడు. కేవలం 26 బంతుల్లోనే 78 పరుగులు చేసి ఆర్సీబీ బౌలర్లకు చుక్కలు చూపించాడు. అతడి స్ట్రైక్ రేట్ ఏకంగా 300 ఉండటం గమనార్హం. సూర్యవంశీ సుడిగాలి ఇన్నింగ్స్‌తో పవర్ ప్లేలోనే ఆర్ఆర్ విజయం లాంఛనమైంది. మరో ఎండ్ లో ధ్రువ్ జురెల్ (43 బంతుల్లో 81 నాటౌట్) యాంకర్ రోల్ పోషిస్తూనే వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలు బాదుతూ జట్టును విజయతీరాలకు చేర్చాడు. రవీంద్ర జడేజా (25 బంతుల్లో 24 నాటౌట్) వికెట్ పడకుండా జాగ్రత్త పడుతూ జురెల్ కు అండగా నిలిచాడు.



### తేలిపోయిన ఆర్సీబీ బౌలింగ్

భారీ స్కోరును కాపాడుకోవడంలో ఆర్సీబీ బౌలర్లు పూర్తిగా విఫలమయ్యారు. కృనాల్ పాండ్యా 2 వికెట్లు (2/30) తీసినా ఫలితం లేకపోయింది. ప్రధాన పేసర్ జోష్ హేజిల్‌వుడ్ 4 ఓవర్లలో ఏకంగా 44 పరుగులు సమర్పించుకున్నాడు. రొమారియో షెపర్డ్ 2 ఓవర్లలోనే 18 పరుగులు ఇచ్చాడు. ఆర్ఆర్ బ్యాటర్ల దాటికి ఆర్సీబీ బౌలర్ల వద్ద ఎలాంటి సమాధానం లేకుండా పోయింది. ఫలితంగా మరో 12 బంతులు మిగిలి ఉండగానే కేవలం 4 వికెట్లు మాత్రమే కోల్పోయి ఆర్ఆర్ 202 పరుగులు సాధించి దర్జాగా గెలుపొందింది.

# మూడో సీడ్‌పై ఆయుశ్ అదిరే విజయం..

### భారత పతక ఆశలు సజీవం..!



చైనా వేదికగా జరుగుతున్న బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో భారత యువ షట్లర్ ఆయుష్ శెట్టి చెలరేగుతున్నాడు. సీనియర్లు చేతులెత్తేసిన చోట తన దూకుడైన ఆటతో ప్రత్యర్థులను మట్టికరిపిస్తున్న ఆయుశ్ సెమీఫైనల్‌కు దూసుకెళ్లాడు. పురుషుల సింగిల్స్‌లో అదుర్స్ అనిపిస్తున్న భారత కుర్రాడు క్వార్టర్స్‌లో మూడో సీడ్ సీడ్ జోనాథన్ క్రిస్టీ(ఇండోనేషియా)ను ఓడించాడు. అద్భుత విజయంతో సెమీస్ చేరిన ఆయుశ్ పతకంపై ఆశలు రేపుతున్నాడు. బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్స్ పురుషుల సింగిల్స్‌లో ఆయుశ్ శెట్టి జైత్రయాత్ర కొనసాగుతోంది. తొలి రౌండ్‌లోనే ఏడో ర్యాంకర్ చైనా ఆటగాడిని ఇంటికి పంపిన ఆయుశ్ అదే ఊపులో 25వ ర్యాంకరైన చీ యూ జెన్(చైనీస్ తైపీ)ను వణికించాడు. క్వార్టర్స్‌లోనూ జోరు చూపించిన భారత షట్లర్ జొనాథన్ క్రిస్టీకి చెక్ పెట్టాడు. హోరాహోరీగా జరిగిన తొలి సెట్‌ను 23-21తో గెలుచుకున్న ఆయుశ్ రెండో సెట్‌లో ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశమివ్వలేదు. 21-17తో మ్యాచ్ ముగించి సెమీస్ పోరుకు సిద్ధమయ్యాడు. తద్వారా ఈ మెగా టోర్నీలో భారత పతక ఆశలను సజీవంగా ఉంచాడీ యంగ్‌స్టర్. సీనియర్లు హెచ్‌హెస్ ప్రణయ్, పీవీ సింధులు ఇప్పటికే టోర్నీ నుంచి నిష్క్రమించిన విషయం తెలిసిందే.



# కథలో బలం లేకున్నా కొత్తదనం

## డెకాయిట్‌గా ఫర్వాలేదనిపించిన అడవిశేష్

అడివి శేష్ డబుల్ హ్యాట్రిక్ విజయాలతో జోరు మీదున్నారు. పైగా 'మేజర్'తో జాతీయ స్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకున్నాడు. దీంతో ఇప్పుడాయన నుంచి రానున్న 'డెకాయిట్'పై ఇటు దక్షిణాదిలోనూ.. అటు ఉత్తరాదిలోనూ మంచి అంచనాలు ఏర్పడ్డాయి. హరిదాస్ (అడివి శేష్) ఓ హత్య కేసులో 13 ఏళ్లుగా జైలు జీవితం అనుభవిస్తుంటాడు. ఓరోజు తనని కడప జైలు నుంచి మారుస్తుండగా పోలీసుల నుంచి తప్పించు కుంటాడు. దీనికోసం ఇషాద్ భాయ్ (అతుల్ కులకర్ణి) అతనికి సాయం చేస్తాడు. హరి అలా తప్పించుకోగానే తనని దుబాయ్ పంపేందుకు అన్ని ఏర్పాట్లు చేయగా.. దానికోసం ఇంకా రూ.60లక్షలకు పైగా డబ్బు అవసరమవుతుంది. అయితే అతను దుబాయ్‌కి వెళ్లేలోపు తనకు అవసరమైన డబ్బు సంపాదించడంతో పాటు మరో పని కూడా చేయాలనుకుంటాడు. తనని జైలు పాలయ్యేలా చేసిన తన మాజీ ప్రేయసి సరస్వతి అలియాస్ జూలియట్ (మృణాల్ ఠాకూర్)పై పగ తీర్చుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఈక్రమంలోనే ఆమెను వెతుక్కుంటూ ఇంటికెళ్లగా ఓ ఆరేళ్ల కూతురి తల్లిగా దర్శనమిస్తుంది సరస్వతి. ఆమె భర్త భాస్కర్ (వైభవ్) తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలై ఉంటాడు. తన ప్రాణాలు కాపాడాలంటే ఆమెకు రూ.1కోటి డబ్బు అవసరం. ఆమె పరిస్థితిని చూసిన హరి.. తన ఆర్థిక అవసరాన్ని అడ్డం పెట్టుకునే దెబ్బ కొట్టాలని ఓ ప్రణాళిక రచిస్తాడు. హరిని సరస్వతి హత్య కేసులో ఎందుకు ఇరికించింది? దీనికి ఆమె భర్త భాస్కర్‌కు ఉన్న లింకేంటి? ఈ కథలో సీఐ స్వామి అలియాస్ రాంబాబు (అనురాగ్ కశ్యప్), కరుణ హాస్పిటల్స్ ఛైర్మన్ (ప్రకాశ్ రాజ్), మల్లి (కామాక్షి భాస్కర్ల) పాత్రలకు ఉన్న ప్రాధాన్యత ఏంటన్నదే కథ. అడివి శేష్ సినిమా అనగానే ప్రేక్షకుల్లో బలమైన భరోసా కనిపిస్తుంది. తను ఓ కథ ఎంచుకున్నాడంటే తప్పకుండా అందులో ఏదో వైవిధ్యత ఉంటుందని.. థ్రిల్‌కు ఏ లోటు ఉండదని అందరి నమ్మకం. ఇక ఈసారి 'డెకాయిట్'కి తనే స్వయంగా కథ, స్క్రీన్‌ప్లే అందించాడనే సరికి దీనిపై ప్రేక్షకుల్లో అంచనాలు మరింత రెట్టింపయ్యాయి. కథ, కథనాల్లో మరీ అంత కొత్తదనమేమీ లేకపోయినా కొన్ని మెరుపులతో ఆ లోటు తెలియనీయలేదు. ఓ కులాంతర ప్రేమకథకు.. తనదైన శైలిలో ట్విస్ట్‌లు, టర్న్‌లు జోడించి ఓ మాస్ యాక్షన్ సినిమాని ఆవిష్కరించే ప్రయత్నం చేశారు శేష్ . హీరో ఎప్పుడైతే జైలు నుంచి తప్పించుకుంటాడో అక్కడి నుంచి సినిమా వేగం పుంజుకుంటుంది. హీరో ఎప్పుడైతే కథానాయిక జీవితంలోకి తిరిగి ఎంట్రీ ఇస్తాడో అక్కడి నుంచి కథలో సంఘర్షణ మొదలవుతుంది. వాళ్లిద్దరూ కలిసి డబ్బు దోచుకునేందుకు సిద్ధమైనప్పటి నుంచి ఆ సంఘర్షణ రెట్టింపవుతుంది. ఓ వైపు నాయకానాయికల్ని వెతికి పట్టుకునేందుకు సీఐ స్వామి రంగంలోకి దిగడం.. వాళ్లని తప్పించుకుని, కథానాయికని పోలీసులకు పట్టించాలని హీరో చేసే ప్రయత్నాలతో ద్వితీయార్ధం థ్రిల్లింగ్‌గా మొదలవుతుంది. క్లైమాక్స్‌ని భావోద్వేగభరితంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేశారు. ఈక్రమంలో హీరో చేసే త్యాగం 'ప్రేయసి రావే' లాంటి క్లాసిక్ చిత్రాన్ని గుర్తు చేస్తుంది. కాకపోతే ఆ ముగింపును ప్రేక్షకులు ఎలా స్వీకరిస్తారన్న దానిపై చిత్ర ఫలితం ఆధారపడి ఉంది.హరిదాస్ పాత్రలో మాసీ లుక్స్‌లో అడివి శేష్ కనిపించిన విధానం.. తన నటన.. మదనపల్లి యాసలో పలికిన సంభాషణలు అన్నీ ప్రేక్షకుల్ని అలరిస్తాయి. యాక్షన్‌తో పాటు భావోద్వేగభరిత సన్నివేశాల్లోనూ అదరగొట్టారు. తన జూలియట్‌గా సరస్వతి పాత్రలో మృణాల్ ఒదిగిన తీరు ఆకట్టుకుంటుంది. అడివి శేష్ రాసుకున్న కథలో కొత్తదనం లేదు. స్క్రీన్‌ప్లేతో తనదైన శైలిలో అక్కడక్కడా మ్యాజిక్ చేసే ప్రయత్నం చేశారు. భీమ్స్ నేపథ్య సంగీతం, పాటలు ఆకట్టుకుంటాయి. ఛాయాగ్రహణం.. నిర్మాణ విలువలు బాగున్నాయి.




# కొరియన్ కనకరాజు నుంచి కమ్సాహంనిదా' పాట ప్రోమో

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, దర్శకుడు మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో వస్తున్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'కొరియన్ కనకరాజు' . ఇండో-కొరియన్ నేపథ్యంలో హారర్-కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను చిత్ర బృందం ఘనంగా ప్రారంభించింది. ఈ చిత్రంలోని మొదటి పాట 'కమ్సాహంనిదా' ప్రోమోను తాజాగా విడుదల చేయగా, దీనికి విశేష స్పందన లభిస్తోంది. సంగీత దర్శకుడు ఎస్. థమన్, వరుణ్ తేజ్ మరియు దర్శకుడు మేర్లపాక గాంధీ మధ్య సాగే ఫన్నీ సంభాషణలతో కూడిన ఈ ప్రోమో యూట్యూబ్‌లో ట్రెండింగ్‌గా నిలిచింది. మెలోడీ కింగ్ సిద్ శ్రీరామ్ ఆలపించిన ఈ పూర్తి పాటను ఏప్రిల్ 11న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, స్టార్ కమెడియన్ సత్య కీలకమైన వినోదాత్మక పాత్రలో అలరించనున్నారు. కొరియా సంస్కృతికి మరియు లోకల్ క్యారెక్టర్ అయిన కనకరాజుకు మధ్య ఉన్న విచిత్రమైన సంబంధాన్ని దర్శకుడు మేర్లపాక గాంధీ తన మార్కు వినోదంతో వెండితెరపై ఆవిష్కరించబోతున్నాడు. ఇప్పటికే మేజర్ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ఆఖరి షెడ్యూల్‌ను దక్షిణ కొరియాలోని అందమైన లొకేషన్లలో పూర్తి చేసుకోబోతుంది. యూవీ క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై వంశీ, ప్రమోద్ మరియు విక్రమ్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. వరుస పరాజయాల తర్వాత వరుణ్ తేజ్ ఈ డిఫరెంట్ కథాంశంతో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు. మనోజ్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ సినిమాను 2026 వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.




# మైఖేల్ జాక్సన్ బయోపిక్ ట్రైలర్ విడుదల విడుదల

ప్రపంచవ్యాప్తంగా సంగీత ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్న పాప్ రారాజు మైఖేల్ జాక్సన్ బయోపిక్ 'మైఖేల్' ఫైనల్ ట్రైలర్‌ను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది . ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో మైఖేల్ జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ రోల్ పోషిస్తుండగా, ట్రైలర్‌లో ఆయన బాడీ లాంగ్వేజ్, డ్యాన్స్ మూమెంట్స్ మరియు లుక్ అచ్చం మైఖేల్ జాక్సన్‌ను తలపిస్తుండటం విశేషం. దర్శకుడు ఆంటోయిన్ ఫుక్వా తెరకెక్కించిన ఈ ట్రైలర్‌లో 'బీట్ ఇట్', 'థ్రిల్లర్', 'బిల్లీ జీన్' వంటి ఐకానిక్ సాంగ్స్ ప్రదర్శనలతో పాటు, మైఖేల్ వ్యక్తిగత జీవితంలోని భావోద్వేగ అంశాలను, బాల్యంలో ఆయన ఎదుర్కొన్న సంఘర్షణలను మరియు వివాదాలను ఎంతో ఆకట్టుకునేలా చూపించారు. ఆస్కార్ విజేత గ్రాహమ్ కింగ్ నిర్మించిన ఈ చిత్రంలో కోల్‌మన్ డొమింగో, నియా లాంగ్, మైల్స్ టెల్లర్ వంటి హాలీవుడ్ ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించారు. కేవలం ఒక సంగీత ప్రయాణంలా కాకుండా, ఒక లెజెండరీ స్టార్ జీవితంలోని ఎత్తుపల్లాలను ఆవిష్కరించే ఈ చిత్రంపై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. అన్ని హంగులతో రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

# దసరాకు ఫౌజీ

ఈ ఏడాది ఆరంభంలో రాజాసాబ్‌తో ఫ్లాప్ ఇచ్చిన రెబల్ స్టార్ ప్రభాస్.. ఇదే ఏడాదిలో సాలిడ్ హిట్ ఇవ్వాలని డిసైడ్ అయ్యాడు. ప్రభాస్ నుంచి 'ఫౌజీ' సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సీతారామం తర్వాత దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఈ సినిమా సెకండ్ వరల్డ్ వార్ బ్యాక్ డ్రాప్‌లో రూపొందుతోంది. ఇప్పటికే మేజర్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. అఫీషియల్‌గా ప్రకటించనప్పటికీ.. వచ్చే దసరాకు ఫౌజీని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. కానీ ఈ ఏడాది డిసెంబరు పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే టాక్ వినిపిస్తోంది. అయితే చిత్ర యూనిట్ మాత్రం ఈ సినిమాను ముందుగా అనుకున్న సమయానికే ప్రేక్షకులకు అందించాలని పట్టుదలతో ఉంది. ఇందుకోసం నిర్మాణ పనులను ముమ్మరం చేస్తూ ఏకకాలంలో షూటింగ్‌ను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. షెడ్యూల్ ప్రకారం సినిమాను పూర్తి చేయడం కోసం మేకర్స్ 'సెకండ్ యూనిట్'ను కూడా రంగంలోకి దించినట్టుగా తెలుస్తోంది.




# ఇప్పుడే మొదలెట్టినట్లుంది

"దక్షిణాది ప్రేక్షకులు నా పట్ల ఎప్పుడూ ఎంతో ప్రేమతో ఉంటున్నారు. నన్ను వాళ్ల కుటుంబంలోని వ్యక్తిలా ఆదరించారు. ఇది నాలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుంది" అంటోంది తమన్నా. ఓవైపు మహిళా ప్రాధాన్య చిత్రాలు, మరోవైపు ఓటీటీ కథలు.. ప్రత్యేక పాటలు.. ఇలా ఎదురొచ్చిన అవకాశాన్ని అందుకుంటూ అభిమానుల్ని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుందీమె. ఈ మధ్యే సినీరంగంలో 21ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలోనే ఇటీవలే ఓ కార్యక్రమంలో పాల్గొన్న తమన్నా మాట్లాడుతూ.. "ప్రస్తుతం నేను నటించిన చిత్రాలన్నీ ఒక్కొక్కటిగా విడుదల కాబోతున్నందుకు ఉత్సాహంగా ఉన్నా. చాలా మంది నటీనటులకు.. ముఖ్యంగా నటీమణులకు ఇలాంటి అవకాశం లభించదు. నా కెరీర్ మొదలై దాదాపు 21ఏళ్లు అయ్యింది. అయినా ఇప్పుడే మళ్లీ ప్రారంభిస్తున్నట్లుగా ఉంది. దక్షిణాది పరిశ్రమలో లభిస్తున్న ఆదరణ నాకు మరింత ఉత్తేజాన్ని కలిగిస్తుంది. అందుకే నేను కూడా వారిని కొత్త కథలు, ప్రయోగాత్మక చిత్రాలతో అలరించాలని భావిస్తున్నాన"ని చెప్పుకొచ్చింది.



Printed, Published and Owned by **RAVU RAJITHA,** Printed at **KAKATHIYA PRINTERS,** LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY. RAJAMUDRA PUBLICATIONS,** Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684,** Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com